తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

Published From: Medchal-Malkajgiri | సంపుటి: 5 సంచిక: 81 పేజీలు : 08 | గురువారం 12-3- 2026 వెల: 3 రూ/.

D NEWS

## ఇరాన్‌తో యుద్ధం నేనెప్పుడు అనుకుంటే అప్పుడే ఆగిపోతుంది

### - యాక్సియోస్ ఇంటర్వ్యూలో ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు




**న్యూయార్క్** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. నేను ఎప్పుడు అనుకుంటే అప్పుడు యుద్ధం ఆగుతుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అన్ని లక్ష్యాలను ఛేదించామని ఆయన వెల్లడించారు. ఇరాన్ వద్ద ఇంకా ఏమీ మిగలలేదని అన్నారు. ఇరాన్‌తో త్వరలో యుద్ధం ముగుస్తుందని వ్యాఖ్యానించారు. యాక్సియోస్‌తో ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, నేను ఎప్పుడు యుద్ధం ముగియాలనుకుంటే అప్పుడే ముగుస్తుందని అన్నారు. తమ ఆపరేషన్‌లో ఇరాన్ లక్ష్యాలను అన్నింటిని ఛేదించామని అన్నారు. మరోవైపు, ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ అంతకుముందు రోజు చేసిన వ్యాఖ్యలు విరుద్ధంగా ఉన్నాయి. అవసరమైనంత వరకు, తమ లక్ష్యాలను సాధించే వరకు యుద్ధం కొనసాగుతుందని కాట్జ్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను ఇంత సమయంలో ముగించాలనే కాలపరిమితి ఏదీలేదని తెలిపారు.

## దీక్ష విరమించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

### - నిమ్మరసం ఇచ్చి విరమింపజేసిన బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్

**హైదరాబాద్** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత నిరవధిక దీక్షకు దిగిన విషయం తెలిసిందే. ప్రభుత్వం నుంచి వెలుగుమట్ల బాధితులకు హామీ వచ్చిన నేపథ్యంలో ఆమె తన దీక్షను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విరమించారు. కవితతో పాటు ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహారాజ్ కూడా దీక్షను విరమించారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య వారికి నిమ్మరసం

2లో..




## సీఎంగానే భరించలేకపోతున్నాం

### ఇక ప్రధాని అయితే దేశం గతేంటీ?

**అమరావతి** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు కొత్త స్థాయికి చేరుకున్నాయి. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో కొన్ని ప్రధాన మీడియా సంస్థల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారని, ఆయనకు ఉప ప్రధాని పదవి దక్కబోతోందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ప్రచారంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ టడ్డి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. బుధవారం తాడేపల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన అనేక ఆసక్తికర అంశాలు

2లో..





## బీఆర్ఎస్‌ను మించి గ్రౌండ్ పాలిటిక్స్‌లో

# కవిత దూకుడు

### - క్యాడర్, లీడర్‌ను ఆకర్షిస్తారా?

**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఒక అనూహ్య మార్పు కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీ ప్రధాన నేతలు ఇంకా ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కొంత తడబడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. తాము ఇంకా సమర్థవంతమైన ప్రతిపక్షంగా మారలేకపోతున్నాం అని గతంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అయితే, సరిగ్గా ఇక్కడే కల్వకుంట్ల కవిత తనదైన శైలిలో రాజకీయ దూకుడు పెంచారు. బీఆర్ఎస్ పార్టీ కంటే వేగంగా ఆమె క్షేత్రస్థాయి సమస్యలపై స్పందిస్తూ, ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల గ్రామంలో పేదల ఇళ్ల కూల్చివేతపై కవిత చేసిన పోరాటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు కారణమవుతోంది. నిరాశ్రయులైన కుటుంబాల కోసం ఆమె ఏకంగా ఖమ్మం నడిబొడ్డున ఆమరణ నిరాహార దీక్షకు దిగడం, పోలీసుల నిర్బంధాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడటం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బీఆర్ఎస్ కేడర్ అంతా స్తబ్దుగా ఉన్న తరుణంలో, ఆమె నేరుగా గ్రౌండ్ లెవల్‌లోకి వెళ్లి బాధితులకు భరోసా ఇవ్వడం ద్వారా అటు పార్టీ శ్రేణుల్లో, ఇటు ప్రజల్లో ఆమెపై సానుభూతి , మద్దతు పెరుగడానికి కారణం అయింది. ఇటీవలే ఢిల్లీ లిక్కర్ కేసు నుండి విముక్తి పొందిన కవిత తెలంగాణ జాగృతి వేదికగా తన రాజకీయ పునరాగమనాన్ని అత్యంత శక్తివంతంగా చాటుకుంటున్నారు. తనను పార్టీ నుండి పంపేశారని చెబుతున్న ఆమె చేస్తున్న పోరాటాలు చూస్తుంటే బీఆర్ఎస్ చేయలేని పనిని ఆమె ఒంటిచేత్తో చేస్తున్నట్లు కనిపిస్తోంది. కేసీఆర్, కేటీఆర్ వంటి అగ్రనేతలు ఇంకా వ్యూహాల్లో నిమగ్నమై ఉండగా, కవిత మాత్రం నేరుగా యాక్షన్ లోకి దిగడం బీఆర్ఎస్‌కు షాక్ లాంటిదే. కవిత ఇప్పుడు తన 'తెలంగాణ ఉద్యమ కాలం' నాటి పంథాను మళ్లీ ఎంచుకున్నారు. అప్పట్లో జాగృతి ద్వారా ఎలాగైతే ప్రజలను సమీకరించారో, ఇప్పుడు కూడా అదే ఫార్ములాతో వెళ్తున్నారు. చట్టసభల్లో గొంతుక కంటే వీధుల్లో చేసే పోరాటమే బలంగా వినిపిస్తుంది అనే సిద్ధాంతాన్ని ఆమె పాటిస్తున్నారు. జగదీష్ రెడ్డి

2లో..



## తెలంగాణ గవర్నర్గా

# శివప్రతాప్ శుక్లా ప్రమాణం

### - శుక్లాతో ప్రమాణం చేయించిన హైకోర్టు సీజే ఏకే సింగ్
### - ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన సీఎం, మంత్రులు, ప్రముఖులు

**హైదరాబాద్** రాష్ట్ర గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. ఉదయం 11.30 నిమిషాలకు లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎకే సింగ్ కొత్త గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో ప్రమాణం చేయించారు. రాష్ట్ర గవర్నర్గా శివప్రతాప్ శుక్లా తెలుగులో ప్రమాణం చేయడం విశేషం. గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రముఖులు హాజరయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లా రుద్రాపూర్‌లో 1952 ఏప్రిల్ 1న జన్మించిన శివప్రతాప్ శుక్లా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, యూపీ మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఇప్పటి వరకు హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా చేసిన శివప్రతాప్ శుక్లా తెలంగాణ గవర్నర్‌గా నియమితులయ్యారు.యూపీలో మొదటిసారి కల్యాణ్సింగ్ నేతృత్వంలో ఏర్పడిన బీజేపీ ప్రభుత్వంలో విద్యాశాఖ సహాయమంత్రిగా స్వతంత్ర హోదాలో పని చేశారు. నాలుగు సార్లు 1993, 1996లలో ఎమ్మెల్యేగా ఎన్నికై విధులు నిర్వహించారు. 1996లో కల్యాణ్సింగ్, రామ్ప్రకాశ్ గుప్తా, రాజనాథ్ల ప్రభుత్వాల్లో మంత్రిగా పని చేశారు. 20 ఏళ్ల తర్వాత 2016 జూన్ 10వ తేదీన యూపీ రాష్ట్రం నుంచి రాజ్యసభకు

2లో..

## స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యంపై

# బహిరంగ దాడి

### దానం, కడియంకు క్లీన్ చిట్ పై కేటీఆర్ ఫైర్




**హైదరాబాద్** ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల అనర్హత పిటిషన్లను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడి అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ బీ-ఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తి (దానం నాగేందర్)కి కూడా క్లీన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును నిస్సిగ్గుగా అవమానించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చీకటి రోజు అని కేటీఆర్ విమర్శించారు.

2లో..

## దానం, కడియంలకు

# భారీ ఊరట

### - మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్




హైదరాబాద్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పై స్పీకర్ తేల్చేసారు. సుదీర్ఘ కాలం సాగిన వాదనల తరువాత స్పీకర్ బుధవారం నిర్ణయం వెల్లడించారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన వారి పైన అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేసారు. స్పీకర్ నిర్ణయం ఆలస్యం కావటంతో త్వరగా తేల్చేలా ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ సుప్రీంను ఆశ్రయించింది. ఫలితంగా సుప్రీం సూచనల మేరకు స్పీకర్ విచారణ పూర్తి చేసారు. ఈ ఇద్దరి విషయంలో ఇప్పుడు స్పీకర్ తీసుకున్న నిర్ణయం సంచలనంగా మారుతోంది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటీషన్ల పైన స్పీకర్ తన నిర్ణయం ఎట్ట కేలకు ప్రకటించారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో, నిర్ణీత గడువు ముగుస్తుండటంతో స్పీకర్ కార్యాలయం ఈ మేరకు నిర్ణయం ప్రకటించింది. మొత్తం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినట్టు ఆరోపణలు ఎదుర్కోగా, వారిని విచారించిన స్పీకర్ గడ్డం ప్రసాద్, ఇప్పటికే ఎనిమిది మందికి క్లీన్‌చిట్ ఇచ్చిన ఇచ్చారు. కాగా ఇక దానం, కడియంల విషయంలో వాదనలు పూర్తయ్యాయి. సుప్రీంకోర్టు సూచనల ప్రకారం మార్చి 12వ తేదీలోపు వీరిద్దరి విషయంలో స్పీకర్ నిర్ణయాన్ని ప్రకటించాల్సివుంది. గత లోక్ సభ ఎన్నికల్లో కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య వరంగల్ ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. ఆమె ఎన్నికల ప్రచారంలో కడియం అంతా తానై వ్యవహరించారు. అంతేకాదు కూతురు గెలుపు కోసం తన వంతుగా కృషి చేశారు. మరోవైపు దానం నాగేందర్ ఏకంగా సికింద్రాబాద్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ టికెట్ పోటీ చేసారు. దీంతో, ఈ ఇద్దరి విషయంలో స్పీకర్ నిర్ణయం ఏంటనేది ఉత్కంఠ పెంచింది.ఈ ఇద్దరిని విచారణ చేసిన స్పీకర్ ఇప్పుడు నిర్ణయం వెల్లడించారు. ఈ ఇద్దరి పైన దాఖలైన అనర్హత పిటీషన్లను డిస్మిస్ చేసారు. ఈ ఇద్దరి పైనా అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్, బీజేపీ వేసిన పిటీషన్లను కొట్టి వేసారు. నేడు సుప్రీంలో అనర్హత పిటీషన్ల పైన విచారణ వేళ స్పీకర్ గురువారం నిర్ణయం ప్రకటించారు. ఇప్పుడు స్పీకర్ వీరి అనర్హత పిటీషన్లు కొట్టి వేయటంతో ఈ ఇద్దరికి బిగ్ రిలీఫ్ గానే భావించాలి. ఈ ఇద్దరూ పార్టీ ఫిరాయించినట్లు ఎక్కడా ఆధారాలు లేవని పేర్కొన్నట్లు సమాచారం. దానం నాగేందర్‌పై అనర్హత

2లో..

## లోక్‌సభ స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

### - కాంగ్రెస్ తన వాదన చెప్పగలిగిందా.?

**న్యూఢిల్లీ** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. సభలో స్పీకర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు తొలి విడత బడ్జెట్ సమావేశాల చివరలో అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై మంగళవారం నుంచి సుదీర్ఘంగా చర్చ జరగ్గా బుధవారం ఓటింగ్ నిర్వహించారు. మూజువాణి ఓటులో అభిశంసన వీడిపోవడంతో స్పీకర్ ఓం బిర్లా గురువారం నుంచి సభకు హాజరుకానున్నారు. ఇక, చర్చలో విపక్షాల విమర్శలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. మొదటి విడత బడ్జెట్ సమావేశాల చివరిలో స్పీకర్



## హరీష్ రాణా కారుణ్య మరణానికి

# సుప్రీంకోర్టు అనుమతి

### - తీర్పు వెల్లడిస్తూ జడ్జి కన్నీళ్లు

**న్యూఢిల్లీ** ప్రమాదవశాత్తూ భవనంపై నుంచి కిందపడి తలకు తీవ్రగాయమై దాదాపు 13 ఏళ్లుగా మంచానికే పరిమితమైన ఓ యువకుడి కారుణ్య మరణం కేసులో సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. జీవచ్ఛవంలా మారిన అతడికి చికిత్సకు నిలిపివేసి, కారుణ్య మరణానికి అనుమతి ఇచ్చింది. కోమాలో ఉన్న ఓ వ్యక్తికి కారుణ్య మరణం ప్రసాదించడం దేశంలో ఇదే తొలిసారి. ఢిల్లీకి చెందిన హరీష్ రాణా కారుణ్య మరణానికి అనుమతించాలని కోరుతూ అతడి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారం ఈ మేరకు తీర్పు వెలువరించింది.వివరాల్లోకి వెళ్తే ఢిల్లీకి చెందిన హరీష్ రాణా 2013 ఆగస్టు 20న చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. అతడు ఉంటోన్న పీజీ నాలుగో ఫ్లోర్ బాల్కనీ నుంచి ప్రమాదవశాత్తూ కిందపడ్డాడు.

2లో..



# విద్యాసంస్థ పరువు తీసేలా వ్యవహరిస్తే ఉపేక్షించం, గురుకుల ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**- నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్**







**కల్వకుర్తి మార్చ్ 11 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సాంఘిక గురుకుల పాఠశాలలో బాలికలతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు.తప్పనిసరిగా ప్రభుత్వం అందించిన కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ఆహారపదార్థాలు ప్రతి ఒక్కరికి కడుపునిండా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.స్టోర్ లో సరుకులు చెక్ చేశారు.నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని సూచించారు.విద్యార్థులతోఆప్యాయంగాపలకరించి ఆహారం ఎలా ఉంది, రుచిగాఉందా అని అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల సౌకర్యాలు, భౌతిక వసతులు, క్రమశిక్షణ మరియు నిర్వహణ పరిస్థితులను వివరంగా పరిశీలించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ గురుకులాల ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతగా నిర్వర్తించి, విద్యార్థుల విద్యా అభ్యున్నతికి మాత్రమే కృషి చేయాలని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎవరికి ఇబ్బందులు కలిగించకూడదని, సంస్థ, పాఠశాల పరువు తీసేలా లేదా ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించరాదు అని కలెక్టర్ హెచ్చరించారు.గురుకులాల్లో ఏమైనా సమస్యలు ఉంటే, వాటిని తక్షణమే ఉన్నతాధికారులు, లేదా తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా, వ్యక్తిత్వ, నైతిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని, గురుకులాల్లో క్రమశిక్షణ, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు హితవు పలికారు.ఉపాధ్యాయుల అంతర్గత విభేదాల కారణంగా విద్యాసంస్థల పరువు తీయకూడదు అని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే విషయాలను ఎవ్వరూ కల్పించిన ఉపేక్షించబడును కలెక్టర్ స్పష్టం చేశారు.ఇటీవల కేజీబీవీ లో జరిగిన ఘటనలపై కొంతమందిని ఉద్యోగం నుండి శాశ్వతంగా టర్మినేషన్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి తప్ప రోడ్డుపైకి విద్యార్థులను పంపడమేమిటని కలెక్టర్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు.సమస్యలు ఉంటే బయట పరిష్కరించుకోండి పాఠశాలలో సమస్యలు సృష్టించి విద్యార్థులకు ఆటంకం కలిగించొద్దని కలెక్టర్ ఆదేశించారు.

ఇకపై ఇలాంటి విషయాలపై సహించబోమని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులకు పరీక్షలు కొనసాగుతున్నందున వారి విద్యాభ్యాసం పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంటె కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్, వెల్దండ ఎంపీడీవో కృష్ణయ్య తదితరులు ఉన్నారు . నాగర్ కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ద్వారా జారీ చేయబడినది.

## దీక్ష విరమించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

ఇచ్చి దీక్షను విరమింప జేశారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కవిత ఖమ్మంలో సోమవారం రాత్రి నిరవధిక దీక్షను చేపట్టారు. పోలీసులు ఆమెను అడ్డుకుని హైదరాబాద్‌కు తరలించగా, నగరంలో ఆమె దీక్షను కొనసాగించారు.వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పంపిణీ చేశారు. వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నామని అన్నారు. పట్టాలు పొందిన వారు నేటి నుంచి తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని కూడా ధైర్యం చెప్పారు. వెలుగుమట్ల అంశంపై ప్రభుత్వం స్పందించడంతో కవిత దీక్ష విరమించారు. దీక్ష విరమణ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తమ పోరాటం ఆగలేదని, కేవలం విరామం మాత్రమే అన్నారు. వెలుగుమట్ల బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు. మన ఆందోళనలు, వెలుగుమట్ల ఆడపడుచుల నిరసనలతో ప్రభుత్వం దిగి వచ్చిందని అన్నారు.

## సీఎంగానే భరించలేకపోతున్నాం

ప్రస్తావించారు.చంద్రబాబు నాయుడు త్వరలో దేశానికి ఉప ప్రధాని కాబోతున్నారంటూ కొన్ని మిడియా సంస్థలు (జగన్ భాషలో ఎల్లో మీడియా) చేస్తున్న హడావుడిపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు జగన్ నవ్వుతూ సమాధానమిచ్చారు. చంద్రబాబును ఇక్కడ ముఖ్యమంత్రిగానే ప్రజలు భరించలేకపోతున్నారు. అలాంటిది ఆయన ఉ ప్రధానమంత్రి అయితే దేశ ప్రజలు ఎలా భరిస్తారు? అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాలనపై ప్రజల్లో తీవ్ర అంసతృప్తి ఉందని, కనీసం ఇక్కడ సరిగా పాలన సాగించలేని వ్యక్తి దేశ స్థాయికి వెళ్తే పరిస్థితి ఏంటన్నట్టు ఆయన కామెంట్స్ చేశారు. గతంలో కూడా చంద్రబాబు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని చూశారని, కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అదంతా మీడియా సృష్టిస్తున్న భ్రమ మాత్రమే అని జగన్ అభిప్రాయపడ్డారు. మీడియాలో వస్తున్న కథనాలను ఆయన తప్పుపట్టారు. బాబును ఆకాశానికి ఎత్తే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఏపీ అసెంబ్లీలో చోటు చేసుకున్న పరిణామాలపై కూడా జగన్ స్పందించారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... వైఎస్ఆర్ సీపీకి ఉన్నది కేవలం 11 మంది సభ్యులే అయినా వారు 1100 మందిలా మాట్లాడుతున్నారని అంటూ కామెంట్ చేశారు. ఈ విషయంపై కూడా మీడియా ప్రతినిధులు జగన్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన పాజిటివ్‌గా తీసుకున్నారు. " మా పార్టీ ప్రతినిధులు అంత నిబద్ధతతో పని చేస్తున్నారు. అది నిజంగా మంచి విషయమే కదా" అని బదులిచ్చారు. కేవలం 11 మంది సభ్యులతోనే ప్రభుత్వం అంతలా భయపడుతోందంటే తమ పార్టీ నేతల గొంతుక ఎంతలా పోరాడుతుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. పవన్ చేసిన వ్యాఖ్యలు తమ సభ్యుల పోరాట పటిమకు నిదర్శనమని, ప్రజల సమస్యల కోసం తాము ఎంత తక్కువ మంది ఉన్నా గట్టిగా పోరాడతామని జగన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల జోలికి వస్తే తాట తీస్తానని చెప్పిన చంద్రబాబు ఆచరణలో చూపడం లేదని విమర్శించారు. వీడియోలతో దొరికిపోయిన ఎమ్మెల్యే, టీటీడీ ఛైర్మన్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. మంత్రులు, ఎమ్మెల్యేల మాత్రమే కాదు, కనీసం తప్పు చేసిన పీఏలపై కూడా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రతి జంట ముగ్గురు, నలుగురు పిల్లలను కనాలని చేసిన కామెంట్స్‌పై కూడా జగన్ మండిపడ్డారు. ఇదంతా డైవర్షన్ పాలిటిక్స్ అని కొట్టిపారేశారు. ఎన్నికల ముందు చంద్రన్న పెళ్లికానుక కింద లక్ష రూపాయలు ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు ఒక్క జంటకైనా డబ్బులు ఇచ్చారా అని ప్రశ్నించారు. తన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు కొత్తగా ముగ్గురు పిల్లల గురించి మాట్లాడటం ప్రజలను మోసం చేయడమేనన్నారు.

## సాగునీటిని విడుదల చేయాలని

# రైతుల రాస్తారోకో

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లాలో రైతుల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. నాగారం మండల కేంద్రంలో సూర్యాపేటజనగామ ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఎస్సారె-స్పీ కాలువల ద్వారా వెంటనే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో రైతులు రోడ్డుపైకి వచ్చారు. వరి పంట ప్రస్తుతం పొట్ట దశకు చేరుకున్నప్పటికీ నీరు లేకపోవడంతో చేలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతుల రాస్తారోకోతో సూర్యాపేట? జనగామ ప్రధాన రహదారిపై కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరుపుతున్నారు. సూర్యాపేట జిల్లాలో రైతుల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. నాగారం మండల కేంద్రంలో సూర్యాపేట?జనగామ ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా వెంటనే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో రైతులు రోడ్డుపైకి వచ్చారు. వరి పంట ప్రస్తుతం పొట్ట దశకు చేరుకున్నప్పటికీ నీరు లేకపోవడంతో చేలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతుల రాస్తారోకోతో సూర్యాపేట? జనగామ ప్రధాన రహదారిపై కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరుపుతున్నారు.

## స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి పెద్ద దెబ్బ

**హైదరాబాద్** పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి లకు స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికి పెద్ద దెబ్ అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్పై ఎంపి గా పోటీ చేసి వ్యక్తి కి క్లిన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజలు ఇచ్చిన తీర్పును నిర్లక్ష్యం చేసినట్టే. పార్టీ మార్పులను నియంత్రించాల్సిన స్పీకర్ వ్యవస్థ, అదే ఫిరాయింపులకు రక్షణగా నిలవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం మార్చుకోవడం సరైంది కాదని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఈ తరహా నిర్ణయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. సరైన సమయంలో ప్రజలే తగిన తీర్పు ఇస్తారని అన్నారు.

## పెళ్లి విషయంలో ప్రేమజంట వాగ్వాదం..

**- మాట నెగ్గలేదని ప్రియుడు ఆత్మహత్య**

**మహబూబాబాద్** ఈ రోజే పెళ్లి చేసుకుందామన్న యువకుడు.. ఇంటర్ పరీక్షల తర్వాత చేసుకుందామని చెప్పిన యువతి, దీంతో మనస్తాపం చెంది ఉరి వేసుకొని ప్రియుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబాబాద్ జిల్లాలో ఘటన జరిగింది. కురవికి చెందిన పెయింటర్ వల్లపునేని శశికుమార్ (21), కేసముద్రం శివారు తండాలోని ఇంటర్ చదువుతున్న యువతి (20).. ఒకరినొకరు సంవత్సర కాలం నుంచి ప్రేమించుకుంటున్నారు. అయితే శశికుమార్.. యువతికి ఫోన్ చేసి, ఇద్దరం ఈ రోజే పెళ్లి చేసుకుందామని పట్టుబట్టగా.. అయితే ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని, అవి పూర్తయ్యాక పెళ్లి చేసుకుందామని యువతి సర్దిచెప్పింది. ఈ విషయమై ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా.. ప్రియురాలు తన మాట వినకపోవడంతో క్షణికావేశానికి గురై శశికుమార్ కురవిలోని తన ఇంట్లో ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## కాకినాడ జిల్లాలో హడలెత్తిస్తున్న పెద్దపులి

**కాకినాడ** గత పదిరోజులుగా పోలవరం ,కాకినాడ జిల్లాలలో తన సంచారం తో పెద్ద పులి హడలెత్తిస్తుంది. ఏలేరు నదీ పరివాహక ప్రాంతం, ఏలేరు వెనుక జలాలు మరియు అటవీ ప్రాంతాలలో పెద్ద పులి తిరుగుతోంది. బుధవారం ప్రత్తిపాడు మండలం ధారపల్లి వద్ద వాటర్ ఫాల్స్ సమీపంలో సంచరిస్తున్నట్లుగా అధికారులు ధ్రువీకరించారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది, పోలీస్ మరియు అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో పరిసర గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసారు. స్థానిక ప్రజలను అప్రమత్తం చేస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేస్తున్నారు. ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం , కిత్తమూరి పేట, కె .మిర్తివాడ , ఉలిగోగుల, మెట్టు చింత, ధారపల్లి గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసారు.

## ఒంగోలులో ఆటో డ్రైవర్ నిజాయితీ..

**ఒంగోలు** ప్రకాశం జిల్లా ఒంగోలులో ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నారు. ప్రయాణికులు ఆటోలో మర్చిపోయిన సుమారు రూ.30 లక్షల విలువైన బంగారు ఆభరణాలను పోలీసులకు అప్పగించి ఆదర్శంగా నిలిచారు. ఈ ఘటనతో ఆటో డ్రైవర్పై ప్రశంసల వర్షం కురుస్తోంది. వివరాల్లోకి వెళితే.. విజయవాడకు చెందిన సుబ్బారావు తన కుటుంబంతో కలిసి ఒంగోలు వచ్చారు. ఈ క్రమంలో ఓ ఆటో ఎక్కి గమ్యస్థానంలో దిగారు. అయితే, హడావిడిలో రూ.30 లక్షల విలువైన బంగారు నగలు ఉన్న బ్యాగును ఆటోలోనే మర్చిపోయారు. కాసేపటికి విషయం గుర్తించిన సుబ్బారావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.మరోవైపు ప్రయాణికులు దిగి వెళ్లిన తర్వాత ఆటో డ్రైవర్ నాగేశ్వరరావు తన వాహనంలో బ్యాగును గమనించారు. అది తన ఆటోలో ప్రయాణించిన వారిదేనని భావించి, వారి కోసం సమీప ప్రాంతాల్లో వెతికారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో నేరుగా ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్లి బ్యాగును పోలీసులకు అప్పగించారు.పోలీసులు బ్యాగును తెరిచి చూడగా అందులో బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సుబ్బారావుకు సమాచారం ఇచ్చి, నగలను ఆయనకు అప్పగించారు

## దానం, కడియంలకు భారీ ఊరట

వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు పిటిషన్ వేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కారు గుర్తుతో పోటీచేసిన కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరడాన్ని ప్రశ్నిస్తూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అనర్హత పిటిషన్ ఫైల్ చేశారు. వీటిని విచారణ చేసిన స్పీకర్ ఇప్పుడు ఈ ఇద్దరికీ రిలీఫ్ ఇస్తూ అనర్హత పిటీషన్లను డిస్మిస్ చేసారు.

## లోక్‌సభ స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

అభిశంసనకు కాంగ్రెస్ పార్టీ నోటీసు ఇవ్వగా 118 మంది ఎంపీలు సంతకాలు చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అమిత్ షా చేసిన విమర్శలకు ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమయ్యాయి. అమిత్'అన్ పార్లమెంటరీ' లాంగ్వేజ్‌ను ఉపయోగించారని ఆరోపించారు. "వారు ప్రవర్తన గురించి మాట్లాడుతున్నారు. వారి నాయకుడు స్వయంగా కన్నుగీటి, దగ్గరకు వెళ్లి ప్రధాన మంత్రిని కౌగిలించుకుని, ఫ్లయింగ్ కిస్ ఇచ్చినప్పుడు అది రొచ్చుగొట్టడం కాదా?" అని షా అన్నారు.

దీనిపై హోం మంత్రి క్షమాపణ చెప్పాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేయడంతో సభలో గందరగోళం నెలకుంది. తన వ్యాఖ్యల్లో అభ్యంతరకరమైన పదాలు ఉంటే రికార్డుల నుంచి తొలగించాలని అమిత్ షా కోరారు. స్పీకర్ అంకితభావాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయని, వారు నిబంధనలు ఉల్లంఘిస్తేనే సభాపతి రంగంలోకి దిగారని అమిత్ షా మండిపడ్డారు. మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ హయాంలోనే పార్లమెంట్ నిబంధనలు రూపొందించారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ రూపొందించిన ఈ నిబంధనలపై తాము చర్చకు సిద్ధమని, పార్టీలకు అతీతంగా సభాపతి వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

ప్రతిపక్షాలు తమకు సంఖ్యాబలం లేకున్నా స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఎన్డీయేకు 293 (బీజేపీ 240, టీడీపీ 16, జేడీయూ 12, ఇతరులు), ఇండియా కూటమికి 238 (కాంగ్రెస్ 99, సమాజ్‌వాదీ పార్టీ 36, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, ఇతరులు) సభ్యులు ఉన్నారు. స్వాతంత్ర్య భారత చరిత్రలో ఇప్పటి వరకూ ముగ్గురు స్పీకర్లు మాత్రమే అభిశంసన ఎదుర్కొన్నారు. లోక్‌సభ మొదటి స్పీకర్ జీవీ మౌలాంకర్, 1987లో బలరామ్ జాకడ్, 2026లో ఓం బిర్లా.

## రిమాండ్ ఖైదీ బద్వేల్ జడ్పీటిసి చిన్న పోలిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ గోవింద రెడ్డి వైకాపా నాయకులు

**బద్వేలు** బద్వేల్ సబ్ జైలులో రిమాండ్ లో ఉన్న జడ్పీటిసి వంకల చిన్న పోల్ రెడ్డి ని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మంగళవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు పెరిగిపోయాయని ఆక్షేపించారు. ఒక కేసు తర్వాత మరో కేసు నమోదు చేస్తూ పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇలాంటి వేధింపులు కొనసాగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఎన్నికల ముందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ "రెడ్ బుక్"లో వైఎస్ఆర్సీపీ నాయకుల పేర్లు నమోదు చేసుకున్నామని చెప్పినట్టుగా ఇప్పుడు అదే విధానాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి , మంత్రి లోకేష్ రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

బద్వేల్ నియోజకవర్గంలో కూడా స్థానిక కూటమి నాయకుల ప్రోత్సాహంతో వైఎస్ఆర్సీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయంగా బలహీనపరచాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. జడ్పీటిసి పోల్ రెడ్డి పై నమోదైన కేసు కూడా ఇదే కుట్రలో భాగమని ఆయన అన్నారు. 2011లో జరిగిన సొసైటీ వ్యవహారంపై అప్పట్లోనే విచారణలు పూర్తై డబ్బులు కూడా తిరిగి చెల్లించి నప్పిటికి దాదాపు 14 సంవత్సరాల తర్వాత అదే అంశాన్ని మళ్లీ తీసుకుని కేసు నమోదు చేయడం పూర్తిగా అన్యాయమని చెప్పారు. 2009-2014,2014?2019, 2019?2024 వరకు మూడు ప్రభుత్వాలు మారినా ఇప్పుడు మల్లి ఈ కేసును తెరపైకి తీసుకురావడం వెనుక రాజకీయ దురుద్దేశ్యాలే ఉన్నాయని విమర్శించారు.ఒక ప్రజాప్రతినిధి అయిన చిన్న పోల్ రెడ్డి కి కనీసం నోటీసు ఇవ్వకుండా నేరుగా అరెస్టు చేసి జైలుకుతీ పంపడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని వైఎస్ఆర్సీపీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కూటమి నాయకులు వారి కుటుంబాలకు సంబంధించిన అనేక అక్రమాల గురించి పత్రికలు, ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి అన్యాయాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ఈ సందర్భంగా జడ్పీటిసి వంకల చిన్న పోల్ రెడ్డి త్వరలోనే బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, వైఎస్ఆర్సీపీ నాయకులు అందరూ ఐక్యంగా నిలబడి పోరాటం కొనసాగిస్తామని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తెలిపారు.×ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మల్లేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర జిల్లా అనుబంధ విభాగాల నాయకులు పార్టీ సీనియర్ నాయకులు వంకల పెద్ద పోలిరెడ్డి, యద్దారెడ్డి, పుత్తా శ్రీరాములు, బిజివేముల రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ టైర్స్ రమణారెడ్డి, రమేష్ బాబు, వెంకటసుబ్బారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, కేశవరెడ్డి, వీరారెడ్డి, జయరాం రెడ్డి, ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌ను మించిగ్రౌండ్ పాలిటిక్స్‌లో కవిత దూకుడు

చెప్పినట్లుగా పార్టీ ఇంకా ప్రతిపక్ష పాత్రకు అలవాటు పడకపోవచ్చు కానీ, కవిత మాత్రం ఇప్పటికే ఆ పాత్రలో ఒదిగిపోయారు. ప్రజా సమస్యలపై ఆమె చూపిస్తున్న ఈ తెగువ, కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు ఆమెకు ప్రజల మద్దతును మరింత పెంచుతున్నాయి. భవిష్యత్తులో బీఆర్ఎస్ కేడర్ కూడా ఆమె నాయకత్వం వైపు మొగ్గు చూపినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. కేటీఆర్ కూడా వెంటనే ప్రెస్ మీట్లు, సోషల్ మీడియా విమర్శలకే పరిమితం కాకుండా ప్రత్యక్షంగా రాజకీయ యుద్ధాలకు దిగాలన్న అభిప్రాయం బీఆర్ఎస్ క్యాడర్ లో వినిపిస్తోంది.

## తెలంగాణ గవర్నర్గా శివప్రతాప్ శుక్లా ప్రమాణం

ఎంపికయ్యారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రిగా మోదీ ప్రభుత్వంలో బాధ్యతలు తీసుకున్నారు. అలా ఎనిమిదేళ్లపాటు 2022 జులై 5 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. మూడేళ్ల కిందట 2023 ఫిబ్రవరి 18న హిమాచల్ప్రదేశ్ గవర్నర్గా నియమితులయ్యారు. ఇప్పుడు తెలంగాణకు బదిలీ అయ్యారు.

## స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా వాడుకోవడానికి ఇది ఒక నిదర్శనమని ఆయన ఆరోపించారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను వ్యక్తిగత లాభాల కోసం మార్చుకుంటుంటే, దానికి స్పీకర్ తన ముద్ర వేయడం వల్ల ప్రజాస్వామ్య విలువలకే ముప్పు వాటిల్లుతుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ణయాలు వ్యవస్థలపై ప్రజలకున్న విశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు ఈ పరిణామాలన్నింటినీ నిశితంగా గమనిస్తున్నారని, ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న వారికి సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో తన నిరసనను వ్యక్తం చేశారు.

### హరీష్ రాణా కారుణ్య మరణానికి

# సుప్రీంకోర్టు అనుమతి

ఈ ఘటనలో అతడి తలకు తీవ్ర గాయం కాగా శరీరం కదలలేని స్థితికి చేరుకుంది. హరీష్ తల్లిదండ్రులు తమ కుమారుడ్ని వైద్యం కోసం ప్రముఖ ఆసుపత్రులు చుట్టూ తిప్పినా ఫలితం లేకపోయింది. అప్పటి నుంచి కోమాలోనే ఉన్న అతడ్ని తల్లిదండ్రులు కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆర్థికంగా, మానసికంగా చితికిపోయిన వారు ఈ నరకం నుంచి తమ కుమారుడికి విముక్తి కల్పించాలని కోరుతూ 2024లో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు వారి అభ్యర్థనను తోసిపుచ్చింది. అనంతరం సుప్రీంకోర్టుకు వెళ్లినా ఆ తల్లిదండ్రులకు నిరాశ తప్పలేదు. అయితే, హరీష్ కోలుకునే అవకాశం లేదని మెడికల్ బోర్డ్ నివేదికలు ఇవ్వడంతో మరోసారి సుప్రీం తలుపు తట్టారు. వైద్యుల నివేదికలను పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం పిటిషన్ విచారణకు అనుమతించింది. ఈ క్రమంలోనే జనవరి 13న హరీష్ రాణా తల్లిదండ్రులతో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మానవీయకోణంలో తమ కుమారుడికి గౌరవప్రమదమైన మరణాన్ని ప్రసాదించాలని వారు వేడుకున్నారు.

ఆ సందర్భంగా లైఫ్ సపోర్ట్ చికిత్సను ఉపసంహరించే అంశాన్ని మాత్రం తాము పరిశీలిస్తామంటూ జస్టిస్ జేబీ వార్దీవాలా, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా తీర్పును వెలువరించిన కోర్టు అతడి కారుణ్య మరణానికి అనుమతి ఇచ్చింది. "గత 13 ఏళ్లుగా కోమాలో ఉన్న అతడిలో ఎలాంటి మెరుగుదల కనిపించలేదని వైద్య నివేదికలు చెబుతున్నాయి రోగిని కాపాడటమే డాక్టర్ విధి. కానీ, అతడు కోలుకునే అవకాశం లేనప్పుడు ఆ విధి నిర్వర్తించడం నిష్ప్రయోజనం అవుతుంది. అతడి గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా లైఫ్ సపోర్ట్ చికిత్సను నిలివేసే బాధ్యత ఎయిమ్స్ చూసుకుంటుంది. ఒకరిని ప్రేమించడం కంటే కష్టకాలంలో వారికి తోడుగా ఉండటమే. హరీష్ రాణా కుటుంబం ఎప్పుడూ అతడి వెంటే ఉంది. జీవితం, ప్రేమ, నష్టం వీటిని పక్కనపెడితే వాస్తవాల ఆధారంగా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాం" అని ధర్మాసనం పేర్కొంది."జీవితాన్ని అంగీకరిస్తున్నారా? అని ఏ మనిషీని దేవుళ్లు అడగరు.. అది నువ్వే తీసుకోవాలి" అని కారుణ్య మరణాన్ని ఓ ఎంచుకోవచ్చా అని కోర్టులు అడిగినప్పుడు (అమెరికా మంత్రి) హెన్రీ (వార్డ్ బీచర్) చెప్పిన మాటలు ఇవి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. విలియం షేక్‌స్పియర్ హామ్లెట్ నవలలోని 'ఉండాలా? వద్దా?' అనే పదబంధాన్ని ఉటంకిస్తూ 'చనిపోయే హక్కు'ను నిర్ణయించడానికి దీనిని ఉపయోగిస్తున్నారని జస్టిస్ జేబీ పార్దీవాలా అన్నారు. 2011లో అరుణ షాన్‌బాగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో అసాధారణ పరిస్థితులలో దేశంలో కారుణ్య మరణాన్ని చట్టబద్ధం చేశారు. లైంగిక దాడి గురైన ఆమె పక్షవాతంతో నాలుగు దశాబ్దాలకు పైగా కోమాలోనే ఉండిపోయారు. ఆమె కోలుకుంటారనే ఆశలేదని వైద్య నివేదికలు పేర్కొనడంతో కారుణ్య మరణానికి అనుమతించాలని కుటుంబసభ్యులు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. అయితే, ఈ తీర్పు అసాధారణ సందర్భాలలో కారుణ్య మరణానికి నిబంధనలను సడలించి, దీనిని అనుమతించింది.

# నేడు మహిళా జన్ సున్వాయ్

**- ఫిర్యాదుల పరిశీలన - స్వీకరణ"**

**అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 13 వరకు దేశవ్యాప్తంగా జాతీయ మహిళా కమిషన్ , రాష్ట్ర మహిళా కమిషన్లు మహిళల సమస్యలను నేరుగా విని వారికి తక్షణ పరిష్కారం చూపేందుకు నిర్వహిస్తున్న మహిళా సున్వాయ్ లో భాగంగా గురువారం మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లాలోని మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ లో జాతీయ మహిళా కమిషన్ చైర్మన్ విజయ రహత్కర్ అధ్యక్షతన "మహిళా సున్వాయ్" నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా మహిళల సమస్యల ఫిర్యాదులను పరిశీలిస్తారని తెలిపారు. వాక్ ఇన్ ఫిర్యాదులను స్వీకరిస్తారన్నారు. ఇట్టి సదా అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.


## కుటుంబ కలహాల కారణంగా ఓ వ్యక్తి ఆత్మహత్య



**కీసర, మార్చి 11,(అక్షర గళం) :** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర మండలం గోదుమకుంట గ్రామంలో విషం సేవించి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.గ్రామానికి చెందిన చిరా లక్ష్మయ్య (50) వృత్తి రీత్యా కూలీగా పనిచేస్తూ కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు.కుటుంబ కలహాల నేపథ్యంలో లక్ష్మయ్య ఈ నెల 10న థమ్స్ అప్ పానీయంలో గుర్తు తెలియని విషపదార్థం కలిపి సేవించినట్లు సమాచారం.విషం సేవించడంతో అతను తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ లక్ష్మయ్య 11న ఉదయం 9.58 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుమారుడు చిరా రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్కపల్లి ఆంజనేయులు తెలిపారు.

## పుట్టినరోజు వేడుకల్లో చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

**- ఐక్యత - ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి**



**కల్వకుర్తి మార్చి 11 (అక్షర గళం):** కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామంలో బుధవారం యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ వార్డు సభ్యులు శివప్రసాద్ అన్న పర్వతాలు కూతురి మొదటి పుట్టినరోజు వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి హాజరై చిన్నారి యేష్నా ను ఆశీర్వదించారు. ఉజ్వల భవిష్యత్తుతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ విజయేందర్ రెడ్డి వార్డు సభ్యులు శివప్రసాద్ తో పాటు పలుగు తండా సర్పంచ్ రమేష్ నాయక్ సంగీత ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్ బాబా గణేష్ శ్రీను పాల్గొన్నారు.

## నేడు సిసి రోడ్డు ప్రారంభోత్సవం



**కల్వకుర్తి మార్చ్ 11 (అక్షర గళం)** ఊరుకొండ మండలంలోని మాదారం గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నాపల్లిలో మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ సహకారంతో 5 లక్షల రూపాయల సిసి రోడ్ మంజూరు అయిందని బుధవారం బిజెపి రాష్ట్ర నాయకులు చర్ల జనార్దన్ రెడ్డి హాజరై ప్రారంభిస్తారని మండల బిజెపి అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మద్యం సేవించిన వ్యక్తికి జైలు శిక్ష ఎస్సై కురుమూర్తి



వెల్దండ మార్చి 11(అక్షర గళం) మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష పడిన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే బుధవారం వెల్దండ మండల పోలీసులు ఎన్ ఫోర్స్ మెంట్ వీధులలో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ ఎదుట శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేయుచుండగా ఆమనగల్ మండలం జంగారెడ్డి పల్లె గ్రామానికి చెందిన దుడ్డు రమేష్ అనే వాహన దారుడు మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టు పడ్డట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు దుడ్డు రమేష్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా మద్యం సేవించి నట్లు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేసి కల్వకుర్తి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై కురుమూర్తి పేర్కొన్నారు కల్వకుర్తి జూనియర్ సివిల్ న్యాయమూర్తి జాడ కావ్య నిందితునికి రెండు రోజులు సాధారణ జైలు శిక్ష 1000 రూపాయలు జరిమానా విధించారని ఎస్సై కురుమూర్తి తెలిపారు



తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

# తెలంగాణ రౌండప్

మంగళవారం - 29 అక్టోబర్ 2024 - పేజీలు

## నీటి ఎద్దడి నివారణకు భూగర్భ జలవనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి :** నీటి ఎద్దడి నివారణకు భూగర్భ జలవనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.కేంద్రీయ భూగర్భ జల బోర్డు, జలశక్తి మంత్రిత్వ శాఖ, జలవనరులు, నదీ జలాల అభివృద్ధి గంగా పునరుజ్జీవ విభాగం ఆధ్వర్యంలో బుధవారం మేడ్చల్ మల్కాజ్గిరి ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని సంబంధిత శాఖల ఇంజనీర్లు, క్షేత్ర, సాంకేతిక సహాయకులకు భూగర్భ జలాలను సంరక్షించుకోవడంపై నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తారని వాటి ఫలితాలు క్షేత్రస్థాయిలో అమలు కావడానికి, కాపాడుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించి, నిర్వహించడానికి ప్రధానంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చాక పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించి నదీ జలాలను ఒడిసి పట్టుకున్నట్టే, అంతరించిపోతున్న భూగర్భ జలాలను కాపాడుకునేందుకు ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, తదితర నిర్మాణాలు ఉపయోగపడతాయన్నారు. శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు ఇలాంటి శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలు సద్వినియోగం చేసుకుని జిల్లాలో భూగర్భ జలాలను పెంచేందుకు ఉన్నతాధికారులు సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సిజిడబ్ల్యుబి శాస్త్రవేత్త డాక్టర్ పండిట్ మధునూర్ మాట్లాడుతూ సాంకేతిక పరంగా భూగర్భ జలాలను కాపాడుకోవడం, వీటికి ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. భూగర్భ జలాలను కాపాడుకునే విషయంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని ఫలితంగా భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. డాక్టర్ సుధీర్ బాబు, సీనియర్ సైంటిస్ట్ మాట్లాడుతూ భూగర్భ జలాల ప్రాముఖ్యత మరియు వాటి పరిరక్షణ అనే అంశం మీద అందరికీ అర్థమయ్యే విధంగా, అర్థవంతంగా, ఉదాహరణలతో వివరించారు మరియు సభ వేదికను నిర్వహించారు. మేడ్చల్ జిల్లా యొక్క భూగర్భ జల స్థితిగతులను జిల్లా భూగర్భ జల అధికారి, ఎం. హరీష్ బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా కేంద్రీయ భూగర్భ జల మండలి మరియు భూగర్భ జల శాఖ మేడ్చల్ జిల్లా వారి ఆధ్వర్యంలో ముద్రించిన అక్విఫర్ మేనేజ్మెంట్ మరియు భూగర్భ జల గణన నివేదికలను అతిథులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిజిడబ్ల్యుబి శాస్త్రవేత్తలు మాధవ్, యాదయ్య, రాంబాబు, అమన్ జైన్ మరియు భూగర్భ జల శాఖ నుండి సత్యనారాయణ, వంశీకృష్ణ, కార్తీక ప్రియ, కమల కుమారి, కార్తీక్, రాకేష్, పవన్ కుమార్ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాంబశివరావు మరియు ఇతర శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులలోని కళలు మరుగున పడకుండా సరైన గుర్తింపు పొందేలా వెబ్ సైట్‌ను క్రియేట్ చేయాలి

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**







అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి: విద్యార్థులలోని కళలు మరుగున పడకుండా సరైన గుర్తింపు పొందేలా వెబ్ సైట్ క్రియేట్ చేసి అందులో అప్ లోడ్ చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. బుధవారం ఘట్కేసర్ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహంలో అందుతున్న బోధన పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కూచిపూడి, గిటారు, కీబోర్డు, పెయింటింగ్ వంటి విభాగాలను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సర్టిఫికెట్ కోర్సుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ ను పరిశీలించి, ఒక కొత్త వెబ్ సైట్ ను క్రియేట్ చేసి అందులో విద్యార్థుల పెయింటింగ్స్ ను అందుబాటులో ఉంచితే, ఆసక్తి గలవారు ఆర్డర్స్ ఇస్తారని అన్నారు. మ్యూజిక్ ఇన్ స్ట్రుమెంట్స్ నేర్చుకున్నవారితో ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలన్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారికి ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని, ఏమైనా కావాలా అని అడుగగా, విద్యార్థినులు ఆడుకోవడానికి పుట్ బాల్, చెస్, వాలీబాల్, అలాగే ఆర్ట్స్ కు కావలసిన ఎక్విప్ మెంట్ కావాలని కోరారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ అవసరమైనవి తప్పకుండా అందిస్తానని అన్నారు. స్కూల్ యాజమాన్యం వారు అవసరమైన వాటి కోసం, అలాగే విద్యార్థులు అడిగిన ఆట వస్తువుల ను కలుపుకొని ప్రతిపాదనలు తనకు పంపాలని సూచించారు. స్టోర్ రూం ను పరిశీలించి ఎక్స్పైరీ డేట్ చెక్ చెస్తూ అంతలోపే వంట సామాగ్రిని వాడుకోవాలని, నాణ్యత గల వస్తువులనే వాడాలని సూచించారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి



కల్వకుర్తి మార్చ్ 11 (అక్షర గళం) మండల పరిధిలోని మార్చల గ్రామానికి చెందిన మొనగాశెట్టి బాలస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని మార్చల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ సిబ్బంది గా పనిచేసి గ్రామానికి సేవా చేశాడని పేరు తెలిపారు. అతని సేవలను గుర్తించి వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం 17000/- (అక్షరాల పది ఏడు వేల రూపాయలు) అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిజాముద్దీన్ పంచాయతీ కార్యదర్శి బండపల్లి రమేష్ సార్, వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, మాయని సుమంతరాజశేఖర్,డొక్కా రజిత మల్లేష్, సందడి పర్వత్ రెడ్డి,ఎం సికిందర్, ఆలకుంట అక్షయ విశ్వేశ్వర్, అదిరాల యాదయ్య, మేకల బాలరాజ్,బిజినపల్లి స్వాతి బాలరాజు, పల్స అనురాధజంగయ్య, కంకల అలివేల జంగమయ్య తదితరులు పాల్గొన్నారులి

## కల్వకుర్తి పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధి చేసిన

# తాగు నీటిని అందించాలి

**- వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి**

**- నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్**









**కల్వకుర్తి మార్చ్ 11 (అక్షర గళం):**ప్రజలకు అందించే తాగునీరు పూర్తిగా శుద్ధితో సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి,రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రజల ఆరోగ్య జీవన ప్రమాణాలు మెరుగుపడేలా గ్రామాలు, పట్టణాల్లో నివసించే ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజూ అందించే త్రాగునీరు సురక్షితంగా ఉండేలా పూర్తిస్థాయిలో శుద్ధి చేసి సరఫరా చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మిషన్ భగీరథ గ్రిడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా త్రాగునీటి శుద్ధి ప్రక్రియ, నీటి శుద్ధి కేంద్రం పనితీరును సమగ్రంగా కలెక్టర్ పరిశీలించారు.నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న నీటి నాణ్యత పరీక్షలను కలెక్టర్ పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. శుద్ధి ప్రక్రియలో పాటిస్తున్న విధానాలు, నీటి నిల్వ ట్యాంకులు, ఫిల్టరేషన్ వ్యవస్థ, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షల సామర్థ్యం తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. నీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు అందే త్రాగునీరు పూర్తిగా సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి శుద్ధి ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలకు అందించే త్రాగునీరు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజల ఆరోగ్యం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రతిరోజూ నిర్వహించే నీటి పరీక్షల నివేదికలను క్రమం తప్పకుండా నమోదు చేసి భద్రపరచాలని కలెక్టర్ సూచించారు.అలాగే రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.కల్వకుర్తిలోని 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల ఈ నీటి శుద్ధి కేంద్రం ద్వారా ప్రతిరోజూ కల్వకుర్తి మరియు అచ్చంపేట నియోజకవర్గాల్లోని సుమారు 460 గ్రామాలకు, అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీకి రోజుకు సుమారు 50 మిలియన్ లీటర్ల త్రాగునీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ అహ్మద్ హుస్సేన్, మిషన్ భగీరథ ఏఈ సంతోష్, తాహసిల్దార్ ఇతర అధికారులు సంబంధిత శాఖల అధికారులు, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ద్వారా జారీ చేయబడినది.

## కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో

# భారీ అగ్నిప్రమాదం

**- ఫర్నీచర్, ముఖ్య రికార్డులు దగ్ధం**

**- సుమారు రూ.8 లక్షల ఆస్తి నష్టం**








కాప్రా, మార్చి 11(అక్షర గళం) :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కాప్రా సర్కిల్ పరిధిలోని సౌత్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అనుమానాస్పద స్థితిలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో కార్యాలయంలో ఉన్న ఫర్నీచర్‌తో పాటు పలు ముఖ్యమైన రికార్డులు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటల తీవ్రతతో భవనానికి పగుళ్లు కూడా ఏర్పడ్డాయి.అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు ముందుగా మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.8 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.అసోసియేషన్ సభ్యుల వివరాల ప్రకారం, మధ్యాహ్నం సుమారు 12.30 గంటల వరకు కార్యాలయంలోనే ఉన్నామని, అనంతరం ఇంటికి వెళ్లిన తర్వాత ఈ అగ్నిప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఇది విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాదని అసోసియేషన్ ప్రతినిధులు అనుమానం వ్యక్తం చేశారు.ఇటీవల అసోసియేషన్‌లో అంతర్గత విభేదాలు తలెత్తి రెండు వర్గాలుగా చీలిన నేపథ్యంలో ఈ ఘటన అనుమానాలకు తావిస్తోంది. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు.

## గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్





**వెల్దండ మార్చి 11 (అక్షర గళం)** వెల్దండ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ మూడో వార్డులో నూతన సీసీ రోడ్డు పనులను బుధవారం సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి ఉపసర్పంచ్ ఎర్ర శ్రీను కార్యదర్శి గిరి వార్డు నెంబర్ సభ్యులు లతో కలిసి నూతన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వెల్దండ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు నెంబర్ సభ్యులు మూడో వార్డు నెంబర్ గుద్దేటి కిష్టాల్ ముదిగొండ కవిత రమేష్ వాణి పురుషోత్తం చారి మారేపల్లి శ్రీను మల్లేశ్వరి రంగనాథం జంగిలి ఆనంద్ బాదేపల్లి రమేష్ రాఘవరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల పుల్లయ్య ఎండి హమీద్ ఎండి రషీద్ మంగళగిరి శ్రీను రాజు దాసరి మహేష్ మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాలను పంపిణీ చేసిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి

**-ఉద్యాన శాఖ సబ్సిడీ గురించి రైతులకు అవగాహన**




కల్వకుర్తి మార్చ్ 11 (అక్షర గళం) తలకొండపల్లి మండల పరిధిలోని,లింగారావుపల్లి గ్రామంలో రైతులకు ఉచిత కూరగాయల విత్తనాలను బుధవారం లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు .వేసవి కాలంలో రైతులకు ఆరుతడి పంటల పైన ద్రుష్టి సాధించాలని ఉద్యాన శాఖ తెలంగాణ ప్రభుత్వం వివిధ సబ్సిడీ విత్తనాల గురించి ఉద్యావన శాఖ అధికారి హిమబిందు తెలిపారు.ఈ పంపిణీ కార్యక్రమంలో లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, (ఎజూా) సీతారాం, పంచాయతీ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, రబ్బానీ రైతులు మల్లె మొగ్గలు వెంకటయ్య బొచ్చుపల్లి రాములు టేకురి రాములు మేలిగిరి రాములు లక్ష్మణ్ రమేష్ నవీన్ మల్లెమొగ్గల యాదయ్య గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





**కల్వకుర్తి మార్చి 11 (అక్షర గళం)** పేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరల్డ్ వరం లాంటిదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో కల్వకుర్తి మండలం మాచర్ల గ్రామానికి చెందిన పోతపల్లి జంగమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందలేక ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో తోడ్పాటు అందిస్తున్నదని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని, అవసరమైన వారికి ఈ పథకం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లెల్ల రాములు, హరీష్ రెడ్డి భాస్కర అజీజ్ జగన్ రాజు సాయి తదితరులు పాల్గొన్నారు.

## సమాధుల ప్రాంగణాలలో

# కనీస సౌకర్యాలు కల్పించాలి

**- జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు వినతి**



**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సమాధుల ప్రాంగణాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ బుధవారం బీజేపీ నేత నల్ల జై శంకర్ గౌడ్ జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సమాధుల ప్రాంగణాలు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై ఉన్నాయని తెలిపారు. అక్కడ సరైన పరిశుభ్రత లేకపోవడం, నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా సమాధుల వద్ద ఉన్న వాష్‌రూమ్‌లు దెబ్బతిన్న పరిస్థితిలో ఉండి ప్రజలు ఉపయోగించుకోలేని స్థితిలో ఉన్నాయని, తాగునీటి సౌకర్యం కూడా లేకపోవడం బాధాకరమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన బోర్‌వెల్ ప్రస్తుతం పనిచేయకపోవడంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ ప్రియమైన వారి అంత్యక్రియలు నిర్వహించడానికి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, సమాధుల ప్రాంగణాలు గౌరవప్రదమైన ప్రదేశాలు కావడంతో అక్కడ కనీస పౌర సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా సమాధుల వద్ద బోర్‌వెల్‌ను మరమ్మత్తు చేసి తాగునీటి సౌకర్యం కల్పించడం, వాష్‌రూమ్‌లను పునరుద్ధరించడం, సమాధుల ప్రాంగణంలో క్రమం తప్పకుండా పరిశుభ్రత నిర్వహించడం, మొక్కలు నాటడం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల కార్యక్రమం కింద ఈ పనులను వెంటనే ప్రారంభించి టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పులి బాలరాం, ప్రముఖ న్యాయవాది కేశవ్ తదితరులు పాల్గొన్నారు.


అక్షరగళం



## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

# జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్







**వెల్దండ మార్చి 11 (అక్షర గళం)** వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంఘిక గురుకుల పాఠశాలలో బాలికలతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. తప్పనిసరిగా ప్రభుత్వం అందించిన కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ఆహారపదార్థాలు ప్రతి ఒక్కరికి కడుపునిండా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. స్టోర్ లో సరుకులు చెక్ చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని సూచించారు. విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించి ఆహారం ఎలా ఉంది, రుచిగాఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల సౌకర్యాలు, భౌతిక వసతులు, క్రమశిక్షణ మరియు నిర్వహణ పరిస్థితులను వివరంగా పరిశీలించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. గురుకులాల ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతగా నిర్వర్తించి, విద్యార్థుల విద్యా అభ్యున్నతికి మాత్రమే కృషి చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎవరికి ఇబ్బందులు కలిగించకూడదని, సంస్థ, పాఠశాల పరువు తీసేలా లేదా ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించరాదు అని కలెక్టర్ హెచ్చరించారు. గురుకులాల్లో ఏమైనా సమస్యలు ఉంటే, వాటిని తక్షణమే ఉన్నతాధికారులు, లేదా తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా, వ్యక్తిత్వ, నైతిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని, గురుకులాల్లో క్రమశిక్షణ, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు హితవు పలికారు. ఉపాధ్యాయుల అంతర్గత విభేదాల కారణంగా విద్యాసంస్థల పరువు తీయకూడదు అని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే విషయాలను ఎవ్వరూ కల్పించిన ఉపేక్షించబడును కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటీవల కేజీబీవీ లో జరిగిన ఘటనలపై కొంతమందిని ఉద్యోగం నుండి శాశ్వతంగా టర్మినేషన్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి తప్ప రోడ్డుపైకి విద్యార్థులను పంపడమేమిటని కలెక్టర్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. సమస్యలు ఉంటే బయట పరిష్కరించుకోండి పాఠశాలలో సమస్యలు సృష్టించి విద్యార్థులకు ఆటంకం కలిగించొద్దని కలెక్టర్ ఆదేశించారు. ఇకపై ఇలాంటి విషయాలపై సహించబోమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు కొనసాగుతున్నందున వారి విద్యాభ్యాసం పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంటే కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్, వెల్దండ ఎంపీడీవో కృష్ణయ్య ఎంఈఓ చంద్రు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, కార్యదర్శి గిరి, తదితరులు ఉన్నారు .

# భర్త హత్య కేసులో భార్యకు, ప్రియుడికి జీవిత ఖైదు

**ప్రియుడితో అక్రమ సంబంధం కొనసాగించేందుకు అడ్డుగా ఉన్న భర్తను హత్య చేసిన భార్య, ఆమె ప్రియుడికి మేడ్చల్-మల్కాజిరి జిల్లా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చింది.**

**కీసర, మార్చి 11,(అక్షర గళం) :** ప్రియుడితో అక్రమ సంబంధం కోసం అడ్డుగా ఉన్న భర్తను హతమార్చిన భార్యకు ఆమె ప్రియునికి జీవిత ఖైదీతో పాటు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున జరిమానా విధిస్తూ కుషాయిగూడ, మేడ్చల్ మల్కాజిరి జిల్లా కోర్టు, సెషన్స్ జడ్జి బుధవారం సంచలన తీర్పునిచ్చిందని కీసర సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు తెలిపారు.ఆయన తెలిపిన కేసు వివరాల ప్రకారం.. దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని ఆర్ జి కె కాలనీకి చెందిన బేర రేణుక (37), 2019 మార్చి 13న రాత్రి తన అక్రమ సంబంధం కొనసాగించేందుకు ప్రియుడు దేవగాడ కిషోర్(30) సహాయంతో, భర్త బేర వసంత్ కు మద్యం తాగించి,కాళ్లు, చేతులు కట్టి, చున్నీతో గొంతు బిగించి హత్య చేశారు. అనంతరం మద్యం సేవించి తన భర్త మృతి చెందినట్లు సృష్టించి కేసు ను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించారు. దీంతో మల్కాజిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామన్నారు. కీసర పోలీసుల సమగ్ర దర్యాప్తు, కోర్టులో సమర్పించిన బలమైన సాక్ష్యాధారాల ఆధారంగా నిందితులు వీరిద్దరిని దోషులుగా తేల్చి కోర్టు పై విధంగా శిక్ష విధించిందని ఆయన తెలిపారు. ఈ కేసులో నిందితులైన బేర రేణుక ఏ1 గా, దేవగాడ కిషోర్ ఏ2 గా వీరిని కోర్టు దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదు శిక్ష తో పాటు జరిమానా విధించిందని తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు అధికారిని, వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ని, కోర్టు కానిస్టేబుల్ లను మల్కాజిరి కమిషనర్ అభినందించారు.

# శంకర్ కొండ తండా ప్రజల త్రాగునీటి దాహార్తికి శాశ్వత పరిష్కారం

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఐక్యత ఫౌండేషన్ టాస్క్ సి ఓ ఓ**

**- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**కల్వకుర్తి మార్చి 11 (అక్షర గళం):** ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ.1.50 లక్షలతో తండాలో ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రం(వాటర్ ప్లాంట్) ఏర్పాటులిఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుటూటాఖ-జ.ా.ా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం. బుధవారం వెల్దండ మండలంశంకర్ కొండ తండాలోపర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ.1,50,000/-(లక్ష యాభై వేలతో) ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా తండావాసులు మేళ తాళాలతో భాజా భజంత్రీలతో గిరిజన సాంప్రదాయ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను నియోజకవర్గంలో నా ప్రయాణం మా ఉమ్మడి గ్రామ పంచాయతీలో(చౌదర్పల్లి) భాగం అయిన శంకర్ కొండ తండా నుండే ప్రారంభించానని,గత పర్యటనలో దాదాపు రూ.15 లక్షలతో సి.సి రోడ్లు మొదలగు పలు అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని,వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని,ముఖ్యంగా రక్షిత త్రాగు నీటి సౌకర్యం ముఖ్యమైంది అని,అందులో భాగంగానే చాలా ప్రాంతాలలో సరైన నీటిశుద్ధి వనరులు లేక కొన్ని చోట్ల ఫ్లోరైడ్ నీరు కావొచ్చు మరికొన్ని చోట్ల ఇతర కలుషితాల నీరు కావొచ్చు ఆరోగ్యవంతమైన నీటిపై అవగాహన రాహిత్యంతో కూడా ప్రజలు వాటిని త్రాగడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని,నా వంతు ప్రయత్నంగా ప్రతి తండాకు శుద్ధమైన త్రాగునీటిని మా ఐక్యత ఫౌండేషన్ సహకారంతో అందించేందుకు ప్రయత్నిస్తున్నామని,ప్రతి తండాలో ప్రజలకు రక్షిత త్రాగు నీరు అందించే ప్రయత్నంలో భాగంగానే బుధవారం శంకర్ కొండ తండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ వాటర్ ప్లాంట్ గ్రామ పంచాయతీ పరిధిలోని గన్యభగత్,సంద్రలగడ్డ మొదలగు తండాలకు కూడా త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యిందని తెలియజేశారు.నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు సందర్భంగా తాండవాసులు మాట్లాడుతూ మా గిరిజన తండా అభివృద్ధికి అడిగిన వెంటనే తమ సమస్యలు తీరుస్తున్న సుంకిరెడ్డి ఎల్లపుడు రుణపడి ఉంటామని,మా శంకర్ కొండ తండాలో నుండే సుంకిరెడ్డి ప్రయాణం ప్రారంభించడం మా అదృష్టంగా భావిస్తున్నామని,మా గ్రామంలో గతంలో కూడా రూ.15 లక్షల తో రోడ్ల నిర్మాణానికి సహకారం అందించి తండా అభివృద్ధిలో భాగం అయ్యారని,ప్రస్తుతం మేము మా త్రాగునీటి సమస్య గురించి చెప్పగా వెంటనే స్పందించి మాకు లక్షా యాభై వేల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మా త్రాగు నీటి దాహార్తి తీరుస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది

ఈ కార్యక్రమంలోసర్పంచ్ ఇస్లావత్ రవీందర్ నాయక్,ఉప సర్పంచ్ పరమేశ్వరి విజయ్,మాజీ సర్పంచ్ నారాయణ పలుగుతండ సర్పంచ్ రమేష్ నాయక్ మరియు శంకర్ కొండ వార్డు సభ్యులు కళ్యాణ్,గాన్శీరామ్,రవి,గోపాల్, రత్ని,బుజ్జి లతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష. జరిమానా

**- కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి.**

కల్వ కుర్తి మార్చ్ 11( అక్షర గళం) మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడ్డ వారిని బుధవారం కోర్టుల హాజరుపరచగా జూనియర్ సివిల్ జడ్జ్ కావ్య జాడ జైలు శిక్షతోపాటు జరిమాన విధించినట్లు కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి బుధవారం మీడియాకు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన యాదాద్రి జిల్లా భువనగిరి మండలం చీకటిమామిడి గ్రామానికి చెందిన చిన్నం వెంకటేశు కు ఒకరోజు జైలు శిక్షతోపాటు జరిమానా నలుగురికి 3800 జరిమానా సోషల్ సర్వీస్ విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. అదే విధంగా కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామగిరి నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న తెల్కపల్లి మండలం దాసర్లపల్లి కి చెందిన కనక శివ వ్యక్తిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ని కూడా సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలి

**- కేఎల్ఆర్ - కేంద్ర కొత్త చట్టాలతో కర్షకలోకానికి నష్టం**

**- శ్రామికులకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే న్యాయం**

**రంగారెడ్డి** పారిశ్రామిక అభివృద్ధితోపాటు... కర్షకుల బాగోగులు చూసినప్పుడే రాష్ట్రం, దేశాభివృద్ధి జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నాడు కందుకూరుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కుమార్ కు మండల ఐఎన్టీయూసీ కార్మిక శాఖ విభాగం అధ్యక్షుల నియామక పత్రాన్ని ఆయన అందజేశారు.మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టీయూసీ అధ్యక్షులు నడికుడి శివ ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేఎల్ఆర్ మాట్లాడారు.కేంద్రం రూపొందించిన కొత్త చట్టాలతో కార్మికుల భద్రత, ప్రాణ, ఆరోగ్యానికి రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల చట్టాలు, రక్షణపై అవగాహన పెంచుకోవాలని నూతనంగా ఎన్నికైన ఐఎన్టీయూసీ నాయకులకు లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## 2026-27 ఆర్థిక సంవత్సరానికి

# విద్యా శాఖకు రూ.118.89 కోట్లు

**- డిజిటల్ క్లాస్ రూములు, మౌళిక సదుపాయాలు**

**- విద్యా రంగ అభివృద్ధికి అగ్రపీఠం వేసిన టిటిడి**

**తిరుపతి,** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంస్థల సమగ్ర అభివృద్ధికి 2026?27 ఆర్థిక సంవత్సరానికి రూ.118.89 కోట్ల నిధులను టిటిడి కేటాయించింది. అత్యాధునిక సాంకేతికత, విద్యార్థుల సామర్థ్యాల పెంపు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ విద్యా శాఖలో సమగ్ర మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.గతంలో టిటిడి విద్యా శాఖలో జీతాలు మినహా అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు ఇలా ఉన్నాయి. 2021?22 సంవత్సరానికి రూ.24.37 కోట్లు, 2022?23 సంవత్సరానికి రూ.39.04 కోట్లు, 2023?24 సంవత్సరానికి రూ.33.08 కోట్లు, 2024?25 సంవత్సరానికి రూ.25.99 కోట్లు, 2025?26 సంవత్సరానికి రూ.13.08 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో భవనాల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి తదితర పనులు చేపట్టారు.ఈ ఏడాది 2026?27 ఆర్థిక సంవత్సరానికి శ్రీ ఎస్వీ విద్యాదాన ట్రస్ట్ మరియు టిటిడి కలిపి విద్యాసంస్థలను మరింత ఆధునికరించి విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మొత్తం రూ.118.89 కోట్లు కేటాయించారు. టిటిడి విద్యా సంస్థల్లో విద్యార్థిని విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఇటీవల జరిగిన సమీక్షలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో టిటిడి విద్యా సంస్థల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఈసారి రూ.118.89 కోట్ల నిధులను కేటాయించారు. ఈ నిధులతో టిటిడి విద్యా సంస్థలలో అదనపు తరగతి గదులు, అదనపు వసతి గదుల నిర్మాణం, పాఠశాలలు మరియు కళాశాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.అలాగే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి స్పోర్ట్స్, సాంస్కృతిక మరియు సహ పాఠ్య కార్యకలాపాలు, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే విద్యార్థుల కోసం ఐఐటీ, నీట్, సీఏ, క్లాట్ తరహా కోర్సులు, స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్ ఓరియెంటెడ్ మరియు వృత్తి ఆధారిత కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నారు.అత్యాధునిక సాంకేతిక బోధనకు పెద్దపీట వేస్తూ డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్లు, స్మార్ట్ ప్యానల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, వర్చువల్ కాన్ఫరెన్స్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే పాఠశాలలు, కళాశాలలలో ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, మొబైల్ మెడికల్ యూనిట్ సేవలు అందించడం వంటి చర్యలు చేపట్టనున్నారు.ప్రత్యేకంగా శ్రీ పద్మావతి మహిళా విద్యాసంస్థల (ఎస్పీడబ్ల్యూ జూనియర్, ఎస్పీడబ్ల్యూ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు)లో చదువుతున్న విద్యార్థినులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు.

**అన్నమయ్య సంకీర్తనలను రాగిరేకుల నుండి పరిష్కరించి బాణీలు కట్టిన ఘనత రాళ్లపల్లి వారిదే**

**- ఆచార్య కొడిదల శోభ**

**తిరుపతి,** అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ 47వ వర్థంతిశ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలను పరిష్కరించడంలో శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ విశేష కృషి చేశారని ఎస్పిడబ్ల్యూ మహిళా డిగ్రీ మరియు పిజి కళాశాల తెలుగు అధ్యాపకులు డా.శోభ తెలిపారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో బుధవారం ఉదయం శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 47వ వర్థంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా డా. శోభ "రాళ్లపల్లి వారు దర్శించిన సారస్వతా లోకము" అనే అంశంపై మాట్లాడుతూ, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు తెలుగు సాహిత్యంలోని విశాలమైన సారస్వత ప్రపంచాన్ని లోతుగా అధ్యయనం చేసి తమ రచనల ద్వారా పాఠకులకు పరిచయం చేసిన మహానుభావులని తెలిపారు. ఆయనకు ఉన్న విస్తృతమైన పాండిత్యం, సాహిత్యంపై ఉన్న అపారమైన అభిరుచి, పరిశీలనాత్మక దృష్టి కారణంగా సాహిత్యంలోని వివిధ ప్రక్రియలను సమగ్రంగా అర్థం చేసుకుని వాటి సౌందర్యాన్ని స్పష్టంగా వివరిస్తూ సాహిత్యాభిమానులకు మార్గదర్శకత్వం చూపారని ఆమె పేర్కొన్నారు. రాళ్లపల్లి వారు తమ రచనల ద్వారా తెలుగు సారస్వతాన్ని సమృద్ధిగా చేసి సాహిత్య లోకానికి చిరస్థాయిగా నిలిచే సేవలు అందించారని ఆమె కొనియాడారు.తరువాత నగరికి చెందిన తెలుగు పండితులు డా. మలేపట్టు పురుషోత్తమాచారి "రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారి జీవితం ? రచనలు" అనే అంశంపై మాట్లాడుతూ, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు తెలుగు సాహిత్యం మరియు సంగీత రంగాలలో విశిష్టమైన సేవలు చేసిన మహనీయులని తెలిపారు. ఆయన జీవితమంతా సాహిత్యాభివృద్ధికి అంకితమై ఉండి అనేక విలువైన రచనలు చేసి తెలుగు భాషకు కీర్తి తీసుకొచ్చారని చెప్పారు. అలాగే ఆయన పండితత్వం, సంగీతంపై ఉన్న లోతైన జ్ఞానం మరియు సాహిత్యంపై ఉన్న అభిరుచి కలిసి ఆయనను గొప్ప రచయితగా, పండితునిగా నిలబెట్టాయని కొనియాడారు.అనంతరం ఎస్వి విశ్వవిద్యాలయం విశ్రాంత అచార్యులు ఆచార్య దామోదర్ నాయుడు "విమర్శకుడిగా రాళ్లపల్లి" అనే అంశంపై ప్రసంగిస్తూ, రాళ్లపల్లి వారు తెలుగు సాహిత్యంలో విశిష్టమైన స్థానం పొందిన మహనీయులని కొనియాడారు. రాళ్లపల్లి గారు కేవలం సంగీత విద్వాంసుడిగానే కాకుండా, సాహిత్యాన్ని లోతుగా అర్థం చేసుకుని విశ్లేషించే నిశితమైన విమర్శనా దృష్టి కలిగిన గొప్ప సాహిత్య విమర్శకుడిగా గుర్తింపు పొందారని చెప్పారు. వారి విమర్శలు లోతైన అధ్యయనం, నిష్పాక్షికత మరియు విశ్లేషణాత్మకతతో కూడి ఉండి తెలుగు సాహిత్య విమర్శకు విశేష సేవ చేశాయని వివరించారు.

## జడ్పీ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను

# పరిశీలించిన కలెక్టర్






**కోహెడ** కోహెడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేసారు. న్నం, గుడ్డు, పాలకూర పప్పు, మిక్స్ వెజిటేబుల్ కర్రీ లను పరిశీలించారు. పాలకూర పప్పు పలుచగా ఉండటం చూసి అసహనం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో పాలకూర పప్పు ఇంత పల్చగా వండుతారా అని వంట సిబ్బందిపై మండి పడ్డారు. మెనూ పాటిస్తున్న కూరలు నాణ్యతతో ఉండాలని ఇష్టానుసారంగా ఏదో మొక్కుబడిగా వంట చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాల విద్యార్థులకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం కోసమే ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో పలు రకాల కూరగాయలను కూడిన భోజనాన్ని పెడుతుందని మధ్యాహ్నం భోజన లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడీలో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బలవర్ధకమైన ఆహారాన్ని పెట్టాలని ఆకుకూరల్లో మునగా ఆకు వాడాలని అంగన్వాడీ టీచర్ ను ఆదేశించారు. పిల్లలతో ఆప్యాయంగా పలకరిస్తూ ఏం తిన్నారు. భోజనం ఎలా ఉందనీ అడుగగా గుడ్డు అన్నం తిన్నామని పిల్లలు కలెక్టర్ కి తెలిపారు.అనంతరం మండలంలోని తంగళ్లపల్లి గ్రామం లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించారు. ఆహార పదార్థాలు తనికి చేస్తూ రోజు కామన్ డైట్ మెనూ పాటిస్తూ రుచికరంగా వండాలని, విద్యార్థులకు భోజనం, వసతి, చదువు విషయం లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.

# పట్టణంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి వ్యక్తికి ఇళ్ల స్థలాలు చూపించాలి



**ఆత్మకూర్** పట్టణంలో దరఖాస్తు చేసిన ప్రతి వ్యక్తికి ఇళ్ల స్థలాలు చూపించాలని, పక్కా గృహాలు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అర్హులైన వారికి పెన్షన్స్ ఇవ్వాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ. రాజశేఖర్,పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ కోరారు. సిపిఎం పార్టీ పట్టణ కమిటీ బృందం ఆధ్వర్యంలోస్థానిక ఎం ఎల్ ఏ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారికి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తికి అర్జీదారునికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని, ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సమస్య ను పరిస్కారికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఏ. రాజశేఖర్, ఏ. రణధీర్ లు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇసుక, ఇనుము, సిమెంట్, ధరలు పెరగడం వలనఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని పేద మధ్యతరగతి కుటుంబాలు చిన్నచిన్న గదిలో నివాసం ఉంటూ ఇబ్బందులకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఇంటి స్థలాల పంపిణీ చేయడానికి అంగీకారం తెలిపింది అన్నారు. తక్షణమే ఇంటి స్థలాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి సర్వే చేయాలని అర్హుల జాబితాను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో 2001 2003లో దుద్యాల రోడ్డు, చక్రం హోటల్ వెనుక, మైనార్టీ కాలనీలో పట్టాలు వచ్చి నేటికీ స్థలాలు రానివారు అనేక మంది ఉన్నారని వారికి కూడా ఇళ్లస్థలాలు ఇవ్వాలని, జగనన్న కాలనీలలో ఇళ్ల స్థలాలు వచ్చి హైవేలో స్థలాలు కోల్పోయిన వారికి నేటికి స్థలాలు చూపించలేదని వారికి స్థలాలు చూపించాలని, ప్రభుత్వ స్థలాల్లో అనేక సంవత్సరాల నుంచి కాపురం ఉంటున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్,ఏ సురేంద్ర,వీరన్న, షైక్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# అన్న కాంటీన్లలో మరింత నాణ్యమైన ఆహార పదార్థాలు అందిద్దాం.

**- దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వండి**

**- కమిషనర్ ఎన్.మౌర్య.**



అన్న కాంటీన్ల ద్వారా ప్రజలకు మరింత నాణ్యతతో, పరిశుభ్రతతో ఆహార పదార్థాలు అందించేలా చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య కమిటి సభ్యులకు, అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్న కాంటీన్ల నిర్వహణ, కమిటీ బాధ్యతలపై సలహా మండలి సభ్యులు, అధికారులతో, అక్షయ పాత్ర ప్రతినిధులు, క్యాంటీన్ నిర్వాహకులతో బుధవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఐదు రూపాయలకే నాణ్యమైన, పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా ప్రభుత్వం అన్న కాంటీన్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన నాలుగు కాంటీన్ల ద్వారా ఇప్పటికే నాణ్యమైన, పరిశుభ్రతతో కూడిన ఆహార పదార్థలను అందిస్తున్నామని తెలిపారు. అయితే మరింత నాణ్యతతో, కాంటీన్లను మెరుగ్గా నిర్వహించేందుకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్న కాంటీన్లను శుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రమైన త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే నిర్ణీత సమయంలో ఆహార పదార్థాలు అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా కమిటీ సభ్యులు, అధికారులు అన్న కాంటీన్లను పరిశీలించాలని తెలిపారు. ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దుకుని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్వాహకులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సాయం అందించేలా దాతలతో సంప్రదించాలని తెలిపారు. వీల్ చైర్లో వచ్చే వారి కొరకు ర్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్న కాంటీన్ల సి.ఈ.ఓ వంశిధర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 205 కాంటీన్లు నిర్వాహస్తున్నామని, నూతనంగా 70 కాంటీన్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మన వూరు – మన కాంటీన్ అనే నినాదంతో అన్న కాంటీన్లను మరింత మెరుగ్గా నిర్వహించేలా, అభివృద్ధి చేసేలా కమిటి సభ్యులు సలహాలు ఇవ్వాలని కోరారు. పుట్టినరోజులు, పెళ్లి రోజులు వంటి ప్రత్యేక రోజుల్లో డొనేషన్ చేస్తే దాత పేరు, తదితర వివరాలను స్క్రీన్ పై ప్రదర్శిస్తామని తెలిపారు. రెండు వేలు రూపాయలు పైన విరాళం ఇస్తే పాన్ నెంబర్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. వీరికి 12జి, 80జి వంటి వారి ద్వారా ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందని తెలిపారు. వృద్దులు, వికలాంగులు కూర్చుని భోజనం తినేలా కుర్చీలు ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. సలహా మండలి సభ్యులు ఆర్.సి. మునికృష్ణ(తిరుపతి ), ఎస్.కె.బాబు(తిరుపతి), సి.కె.రేవతి (తిరుపతి), రాధ (పుత్తూరు), ప్రభావతి (వేంకటగిరి), డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, అక్షయ పాత్ర, హరే కృష్ణ మూవీ?మెంట్ ప్రతినిధులు శివ గణేష్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళను చావు నుండి కాపాడిన పోలీసులు

**ప్రజల మన్నలను పొందుతున్న సీఐ ప్రభాకర్**

**నరసరావుపేట,** :పల్నాడు జిల్లా నరసరావుపేట శ్రీనివాస్ నగర్ కు చెందిన అన్నం రమణ (55), భర్త కొండయ్య ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్‌లో చికిత్స తీసుకున్నప్పటికీ తగ్గకపోవడంతో కలత చెంది రైలుకింద పడేందుకు వెళ్లిన ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన నరసరావుపేట టూ టౌన్ సీఐ చి. ప్రభాకర్ తన సిబ్బందిని పంపించి ఆమెను సురక్షితంగా తీసుకుని వచ్చి ఇంటికి చేర్చించారు.టూ టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నరసరావుపేట పట్టణ ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని స్థానికులు అభినందిస్తున్నారు. ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించే సీఐని ఇప్పుడే చూస్తున్నామని ప్రజలు పేర్కొంటున్నారు.



## హాస్టల్ ఇబ్బందులను

# అధికారులు పట్టించుకోవాలి

**హైదరాబాద్** గచ్చిబౌలి ప్రశాంత్ హిల్స్ లో హాస్టల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది.అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ మరో రేండు రోజుల్లో గ్యాస్ సమస్య తీవ్రం కానుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలిండర్ సరఫరా చేయకపోతే హస్టల్ లలో వంట వండే పరిస్థితి లేదు. నగరంలో దాదాపు 11వేల హాస్టల్స్ ఉన్నాయి..అందులో 10 లక్షల పైన మంది ఐటి ఉద్యోగులు, విధ్యారులు నివాసం ఉంటున్నారని అన్నారు.వారం రోజులుగా యుద్ధం కారణంగా గ్యాస్ కోరత ఉంది..గ్యాస్ ధర 1740 నుంచి 2500 వరకు పేంచడం జరిగింది. గ్యాస్ ధర రేట్టింపు చేసిన గ్యాస్ కోని హస్టల్ నివాసం ఉంటున్న వారికి వంట చేసి అందించగలం. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ గ్యాస్ సిలిండర్ సరఫరా కోరత ఉందని గ్యాస్ సరఫరా చేయడం లేదు. నగరంలో గ్యాస్ సిలిండర్ లేకుండా ప్రత్యమ్నాయా మార్గాల్లో కట్టేల లాంటివి ఉపయేగించే వంటలు వండటానికి కోద్దిగా సమయం పడుతుంది. కాని ప్రత్యమ్నాయ మార్గాలు కోరుకు సమయం పడుతుంది..కావున రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు హస్టల్ అసోసియేషన్ ఇబ్బందులను పరిగణలోకి తిసుకోవాలని అన్నారు. . హస్టల్ లకు వేసే గ్యాస్ సిలిండర్లు కమర్షియల్ కాకుండా డొమెస్టిక్ చేయాలని అభ్యర్థించారు

# శ్రీవారిని దర్శించుకున్న బ్యాండ్ మేళం బృందం

**తిరుమల** తిరుమల శ్రీవారి సేవలో బ్యాండ్ మేళం మూవీ టీమ్ నిర్మాత కోన వెంకట్,నటి నటులు హర్ష్ రోషన్,శ్రీదేవి,ముక్కు అవినాష్ లు పాల్గొని శ్రీవారి ఆశీస్సులు అందుకున్నారు.వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు.దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయం వెలుపలకు వచ్చిన వీరు మీడియాతో మాట్లాడుతూ మార్చ్ 26 న బ్యాండ్ మేళం చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ముందుగా శ్రీవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు సినిమాను చూసి ఆదరించాలని అలాగే ఆశీస్సులు అందించాలని కోరారు.అయితే వీరిని చూసేందుకు అభిమానులు ఉత్సాహం చూపించడంతో పాటు ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

# తిరుమలపై వైకాపా నేతల అబద్ధపు ప్రచారాలు

**తిరుపతి**తిరుమల పవిత్రతను దెబ్బతీస్తూ, రాజకీయ ప్రయోజనాల కోసం వైకాపా నేతలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని టీటీడీ పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి మండిపడ్డారు.తిరుపతి ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైకాపా నాయకుల తీరుపై నిప్పులు చెరిగారు.వైకాపా నేతలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ భానుప్రకాష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. "శ్రీవేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో మేము ఎప్పుడూ విశ్వాసపాత్రమైన కుక్కల వలె సేవలందిస్తామని వైకాపా నేతలు మాత్రం గుంటకాడ నక్కలలా అదను చూసి తిరుమలపై విషం చిమ్ముతున్నారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోలేక, భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు.మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని ఉద్దేశించి భానుప్రకాష్ రెడ్డి నేరుగా సవాల్ విసిరారు. "మీ హయాంలో టీటీడీలో జరిగిన పనుల్లో ఎక్కడా కమీషన్లకు కక్కుర్తి పడలేదని కాణిపాకం వినాయక ఆలయం వద్ద సత్యప్రమాణం చేసే ధైర్యం మీకు ఉందా?" అని ప్రశ్నించారు. ఇకపై వైకాపా నేతలు మీడియా సమావేశాలు పెట్టి అడ్డగోలుగా మాట్లాడటం మానుకోవాలని, ఏదైనా మాట్లాడితే పక్కా ఆధారాలతో వాస్తవాలు మాట్లాడాలని ఆయన హితవు పలికారు. తిరుమల ప్రతిష్టను గంగలో కలిపే ప్రయత్నం చేస్తే భక్తుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# బెల్లంపల్లిలో బీజేపీ నిరసన

**మంచిర్యాల** బెల్లంపల్లి పట్టణంలో రైతు బంధు పై బిజెపి ఆధ్వర్యంలో నిరసన జరిగింది. రైతుబంధు నిలిపివేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడ్డారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇందులో భాగంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్ ల సమావేశం లో రైతులకు రైతు బంధు బంద్ చేస్తున్నం. రైతు బంధు తోత రైతులు తాగుబోతులు గా తయారవుతున్నారనడాన్ని ఖండించారు. తెలంగాణ రైతులకుఅవమానించిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి అని అన్నారు. . వెంటనే రైతుల ఖాతాలో రైతు బంధు వేయాలి అని డిమాండ్. చేశారు.

## "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"

# కార్యక్రమాన్ని బాధ్యతగా కొనసాగించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్** నిర్మల్ జిల్లా లోనీ లక్ష్మణచందా మండలం పొట్టపల్లి (కె) గ్రామంలోఈరోజు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. స్థానికులతో కలిసి చీపురుతో పరిసరాలు శుభ్రం చేశారు. కొడవలితో పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రతిరోజు బాధ్యతగా ప్రజలంతా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలలో గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. అర్హత ఉన్న మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరి, తద్వారా లభించే రుణాల వల్ల ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా, గ్రామస్తులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళా సంఘాల సభ్యులకు వివిధ వస్తువుల తయారీలో శిక్షణను ఇప్పించి, మార్కెటింగ్ చేసుకునే విధంగా ప్రోత్సహిస్తామని అన్నారు. గ్రామస్తులు ఎవరూ కూడా తమ పిల్లలకు నిర్ణీత వయసు దాటనిదే వివాహాలు చేయరాదని సూచించారు.ఆ తర్వాత, నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ప్రతిరోజు సమయం ప్రకారం మొక్కలకు నీటిని అందిస్తూ, మొక్కలను సరిగ్గా పెంచాలని పేర్కొన్నారు. మొక్కల పెంపకం కు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. సమీపంలోనే గల మండల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి, రోజు పాఠశాలకు రావాలని చెప్పారు. బోర్డుపై రాసిన అక్షరాలను వారితో చదివిపించారు. పిల్లలకు ప్రతిరోజు మెనూ ప్రకారం మంచి ఆహారాన్ని అందించాలన్నారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పాఠశాల మరమ్మత్తుల విషయమై ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, జెడ్పి సిఈఓ శంకర్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, గ్రామ సర్పంచ్ ముఖేష్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, ఇతర అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో సివిల్ సప్లై అధికారుల మెరుపు దాడి

**- 160 క్వింటాళ్ల చౌక బియ్యం స్వాధీనం**

**మచిలీపట్నం** మచిలీపట్నంలోని చింతచెట్టు సెంటర్ వద్ద బుధవారం తెల్లవారుజామున సివిల్ సప్లై అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల సమయంలో చౌక బియ్యాన్ని లారీలో అక్రమంగా తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో అధికారులు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు.తనిఖీల్లో అనుమతి లేకుండా తరలిస్తున్న సుమారు 160 క్వింటాళ్ల చౌక బియ్యం ను అధికారులు గుర్తించారు. వెంటనే ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పోలీసుల సహాయంతో ఇరుగుదురు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు సమాచారం అందించామని, బియ్యం అక్రమ రవాణా వెనుక ఉన్న వారిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

## ఇండియన్ స్కూల్ ఆఫ్

# అగ్రికల్చర్ వ్యవస్థను ఏర్పాటు

**అమరావతి :** రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం బుధవారం జరిగింది. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు యాక్షన్ ప్లాన్ ప్రకటించారు. వ్యవసాయానికి ప్రోత్సాహమిచ్చేలా ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అనే వ్యవస్థను ఏర్పాటు చేస్తామంటూ సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇండియన్ బిజినెస్ స్కూల్ తరహాలో వ్యవసాయం కోసం అత్యున్నత సంస్థ ఏర్పాటు చేద్దామని అన్నారు.


# పిల్లలకు బెస్ట్ స్నాక్స్..

## ఇంట్లోనే సింపుల్‌గా రాగి లడ్డూ..!



పిల్లలకు మంచి పోషకాలు కలిగిన ఆహారం పెట్టాలని ప్రతి తల్లి కోరుకుంటుంది.ఇక స్కూల్ నుంచి వచ్చాక పిల్లలు ఏవైనా స్నాక్స్ తినడానికి ఇష్టపడుతుంటారు. దీంతో అసలు వారికి ఎలాంటి స్నాక్స్ పెట్టాలో తెలియక, చాలా మంది తల్లిదండ్రులు సతమతం అవుతారు. అయితే అలాంటి వారి కోసమే అదిరిపోయే ఐడియా. పిల్లలకు మంచి పోషకాలు కలిగిన ఆహారం పెట్టాలని ప్రతి తల్లి కోరుకుంటుంది.ఇక స్కూల్ నుంచి వచ్చాక పిల్లలు ఏవైనా స్నాక్స్ తినడానికి ఇష్టపడుతుంటారు. దీంతో అసలు వారికి ఎలాంటి స్నాక్స్ పెట్టాలో తెలియక, చాలా మంది తల్లిదండ్రులు సతమతం అవుతారు. అయితే అలాంటి వారి కోసమే అదిరిపోయే ఐడియా.మీ పిల్లలు హెల్దీగా ఉండాలి అంటే, వారికి మంచి ప్రోటీన్, ఐరన్, వంటివి అందాలంటే, తప్పక వారికి రాగి లడ్డూ పెట్టాల్సిందే. రాగిలడ్డు తినడం వలన ఇది శరీరానికి అవసరమైన ప్రోటీన్, ఖనిజాలు, విటమిన్స్ అందిస్తుంది. అయితే చాలా మంది రాగి జావ తాగడానికి ఇష్టపడరు, ముఖ్యంగా పిల్లలకు రాగి జావ తాగడం అస్సలు నచ్చదు. అయితే అలాంటి సమయంలో రాగులతో లడ్డూ చేసి ఇస్తే వారు ఎంతో ఇష్టంగా తింటారు. కాగా, అసలు రాగి లడ్డూ ఎలా తయారు చేయాలో ఇప్పుడు చూద్దాం.కావాల్సిన పదార్థాలు : రాగి పిండి ఒక కప్పు, యాలకుల పొడి, పావు కప్పు, బెల్లం పొడి, అరకప్పు, నెయ్యి రెండు స్పూన్స్, పాలు పావు కప్పు, జీడిపప్పులు గుప్పెడు, బాదం పప్పు గుప్పెడు, కొబ్బరి తురుము పావు కప్పు.తయారీ విధానం : గ్యాస్ ఆన్ చేసి, స్టవ్ మీద పాన్ పెట్టాలి. అందులో నెయ్యి వేసి, జీడి పప్పు, బాదం పప్పులు వేయించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత అదే నెయ్యిలో మంట కాస్త తగ్గించి, నెయ్యిని దోరగా వేయించుకోవాలి. తర్వాత అదే పిండిలో బెల్లం తురుము, యాలకుల పొడి, ఎండు కొబ్బరి తురుము వేసి వేయించుకోవాలి. ఇప్పుడు బాగా కాచిన పాలను పిండిలో వేసి చిన్న మంటపై మెల్లిగా కలుపుతూ ఉండాలి. రెండు మూడు నిమిషాలు కలిపిన తర్వాత అది దగ్గరగా వస్తుంది. అప్పుడు గ్యాస్ ఆఫ్ చేసి, దానిని ఒక నిమిషం పక్కన పెట్టుకోవాలి. వేడి తగ్గి గోరు వెచ్చగా ఉన్న సమయంలో వాటి లడ్డుల్లా చుట్టుకొని, గాలి చొరబడి డబ్బాల్లో వేసి మూత పెట్టేసుకోవాలి. ఇక ప్రతి రోజూ ఒక లడ్డూ మీ పిల్లలకు స్నాక్‌గా ఇవ్వడం వలన వారి ఆరోగ్యం బాగుంటుంది.

# మచ్చలతో ఇబ్బంది పడుతున్నారా..?



చర్మం పై మొటిమలు రావడం చాలా సాధారణం. అయితే వాటిని తగ్గించడానికి రసాయనాల జోలికి వెళ్లకుండా.. ఇంట్లో ఉండే సహజ పదార్థాల తోనే పరిష్కారం పొందొచ్చు. మొటిమలు రావడం చాలా మందికి కామన్ ప్రాబ్లమ్. అయితే దీనికి పరిష్కారం మన వంటగదిలోనే దొరుకుతుంది. కారం, ఎక్కువ నూనె, చక్కెర ఉన్న ఆహారాలను తగ్గించి కొన్ని సహజమైన ఇంటి చిట్కాలు పాటిస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి. కలబంద లోని ఔషధ గుణాలు చర్మాన్ని శుభ్రంగా ఉంచుతాయి. మొటిమలకు కారణమయ్యే క్రిములను తొలగిస్తాయి. దీనిలో ఉండే విటమిన్ జ, విటమిన్ జు, బీటా కెరోటిన్ లాంటి పోషకాలు చర్మాన్ని పాడవకుండా కాపాడతాయి. రోజూ మీ ముఖానికి శుభ్రంగా కలబంద గుజ్జు రాసి 10 నిమిషాల తర్వాత కడిగేయండి. చర్మం తాజాగా మెరుస్తుంది. పసుపు సహజంగా బ్యాక్టీరియాను అడ్డుకుంటుంది. ఇది మొటిమల వల్ల వచ్చే ఎర్రదనాన్ని తగ్గిస్తుంది. దీని కోసం సగం టీస్పూన్ పసుపును. ఒక టీస్పూన్ కలబంద గుజ్జుతో బాగా కలిపి ముఖానికి రాయండి. 10 నిమిషాల తర్వాత శుభ్రంగా కడగాలి. ఇది చర్మాన్ని శుభ్రపరిచే సాధారణ మాస్క్ గా పని చేస్తుంది. గ్రీన్ టీ చర్మానికి చాలా మంచిది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని రక్షిస్తాయి, ముడతలను తగ్గిస్తాయి. ఒక గ్రీన్ టీ బ్యాగ్‌ను వేడినీటిలో మరిగించండి . ఆ తర్వాత చల్లారిన తర్వాత దానిలో ఒక చెంచా కలబంద జెల్ కలిపి స్ప్రే బాటిల్‌లో పోయండి. ఈ మిశ్రమాన్ని ముఖంపై స్ప్రే చేయండి. ముఖ్యంగా మొటిమలు ఎక్కువగా ఉన్న చోట ఎక్కువగా స్ప్రే చేస్తే మంచి ఫలితం వస్తుంది. 2 నుంచి 3 గంటల తర్వాత కడిగేయవచ్చు. ఈ మూడు సహజ చిట్కాలు మొటిమల సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. మితంగా, క్రమం తప్పకుండా ఉపయోగిస్తే చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ సంరక్షణలో సహజ పద్ధతులు పాటిస్తే చర్మం పొడిబారకుండా.. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా చక్కటి ఫలితాలు కనిపిస్తాయి.

# రాత్రిళ్లు సరిగ్గా నిద్రపట్టడం లేదా?

నేటి జీవన శైలి కారణంగా ఆరోగ్యమైన ఆహారం తినడం కరువైంది. దీంతో లేనిపోని ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా నేటి తరం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో నిద్రలేమి ఒకటి. ఎవరైనా కనీస నిర్దిష్ట గంటల కంటే తక్కువ సమయం నిద్రపోతే వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఆరోగ్యంగా ఉండటానికి ప్రతిరోజూ ఆరోగ్యకరమైన ఆహారం తినడం చాలా ముఖ్యం. కానీ నేటి జీవన శైలి కారణంగా ఆరోగ్యమైన ఆహారం తినడం కరువైంది. దీంతో లేనిపోని ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా నేటి తరం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో నిద్రలేమి ఒకటి. ఎవరైనా కనీస నిర్దిష్ట గంటల కంటే తక్కువ సమయం నిద్రపోతే వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యకు మనం తీసుకునే ఆహారం కూడా ప్రధాన కారణం. అందువల్ల రాత్రిళ్లు బాగా నిద్రపోవాలనుకుంటే, పడుకునే ముందు ఎట్టిపరిస్థితుల్లోనూ కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలని వైద్యులు అంటున్నారు. మాంసంలో కొవ్వు, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. అందుకే రాత్రిపూట మాంసం తినకూడదు. మీకు ఎంత ఇష్టం ఉన్నా సరే రాత్రిళ్లు మాంసాహారాలు ఎట్టిపరిస్థితుల్లోనూ తినకపోవడమే మంచిది. కారంగా ఉండే ఆహారం తినడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. ముఖ్యంగా రాత్రిపూట కారంగా ఉండే ఆహారం తినడం వల్ల జీర్ణక్రియ మరింత కష్టమవుతుంది. ఇది అసిడిటీ సమస్యలకు కూడా దారితీ స్తుంది. చాలా మందికి రాత్రి భోజనం తర్వాత కాఫీ తాగే అలవాటు ఉం టుంది. అయితే కాఫీలో కెఫిన్ అధికంగా ఉండటం వల్ల నిద్రలేమి సమత్య వస్తుందని నిపుణులు అంటున్నారు. అందుకే రాత్రి భోజనం తర్వాత కాఫీ తాగడం మంచిది కాదు. కొంతమంది రాత్రి భోజనం తర్వాత టీ తాగుతారు. కాఫీ లాగే, టీ ఆకులలో కూడా కెఫిన్ ఉంటుంది. కాబట్టి పడుకునే ముందు టీ తాగడం వల్ల నిద్రపై తీవ్ర ప్రభావం పడుతుంది. జంక్ ఫుడ్‌లో సంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి ఆహారాలు త్వరగా జీర్ణం కావు.

తెలుగు దినపత్రిక https://aksharagalam.com అక్షరగళం ప్రతి అక్షరం ప్రజల కోసం



# ఎన్డీయేకు జై కొట్టిన జగన్



**విజయవాడ,** జాతీయస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి చర్చకు వచ్చింది. ఆ పార్టీ ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. జాతీయస్థాయిలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో లోక్సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఇండియా కూటమి అంతా ఈ తీర్మానానికి మద్దతు ప్రకటించింది. తృణమూల్ కాంగ్రెస్ సైతం తమ మద్దతు పై ప్రకటన చేసింది. దీనిపై పార్లమెంట్లో చర్చ జరగనుంది. ప్రభుత్వ సమాధానం తర్వాత ఓటింగ్ నిర్వహిస్తారు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసానికి మద్దతు ఇస్తుందా? వ్యతిరేకిస్తుందా అనేది హాట్ టాపిక్. ఒక విధంగా ఇది ఆ పార్టీకి సంక్లిష్ట సమస్య. అవిశ్వాసానికి మద్దతు ఇస్తే బిజెపి ఆగ్రహానికి గురికాక తప్పదు. ఒకవేళ వ్యతిరేకిస్తే మాత్రం జాతీయస్థాయిలో ఆ పార్టీకి స్నేహితులు అనేవారు కరువు అవుతారు.వైసీపీ నిర్ణయంపై హాట్ డిస్కషన్.. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి 21 మంది కూటమి ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరంతా ఎన్డీఏ కు మద్దతుగా ఉంటారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. కచ్చితంగా వీరు ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి. పోనీ తెలంగాణలో కెసిఆర్ పార్టీకి ఎంపీలు ఉన్నారా అంటే లేరు. దీంతో ఆ పార్టీకి వచ్చిన ఇబ్బందులు ఏమీ లేవు. 17 మంది ఎంపీలకు గాను చెరి సగం ఎంపీలు కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి పంచుకున్నాయి. ఎంఐఎం కు ఒక్క ఎంపీ ఉన్నారు. అయితే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ఏంటి అనేది హాట్ టాపిక్.గతంలో ఉపరాష్ట్రపతి త పాటు స్పీకర్ ఎన్నికల సమయంలో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇచ్చింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తాజాగా జగన్మోహన్ రెడ్డి తన పాత కేసుల విషయంలో బెంగళూరు వేదికగా కీలక చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వచ్చాయి. మద్యం కుంభకోణం, వివేకానంద రెడ్డి హత్య కేసు, జగన్ పై ఉన్న పాత కేసులు తెరపైకి వస్తున్న నేపథ్యంలో.. జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా ఎన్డీఏకు మద్దతుగా నిలుస్తారన్న వారే అధికం. పార్టీ ఎంపీలతో ఇప్పటికే సమావేశం నిర్వహించారు జగన్మోహన్ రెడ్డి. సూత్రప్రాయంగా ఎన్డీఏకు మద్దతు ఇచ్చేందుకు ఒక నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకవైపు బిజెపి భాగస్వామిగా ఉన్న కూటమికి వ్యతిరేకంగా ఉంటూనే.. తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉన్న ఎన్డీఏకు జగన్మోహన్ రెడ్డి మద్దతు తెలపడం మాత్రం జాతీయస్థాయిలో హాట్ టాపిక్ అవుతోంది. ఇది ఆ పార్టీకి ఇబ్బందికరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# కేడర్‌లో అసంతృప్తి..

**కాకినాడ,** జనసేన పార్టీఆవిర్భావ దినోత్సవం అంటే ఆ పార్టీ కేడర్‌కు ఒక పండగ. అణచివేతను ఎదిరించి, ప్రశ్నించే గొంతుకగా పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో, ఈసారి పిఠాపురం వేదికగా జరిగే వేడుకలు రాజకీయంగా పెను సంచలనం సృష్టిస్తాయని అందరూ భావించారు. కానీ, అనూహ్యంగా పార్టీ అధిష్టానం ఈ వేడుకలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జనసైనికులను తీవ్రగ్భ్రాంతికి గురిచేసింది.రాష్ట్ర రాజకీయాల్లో జనసేన గ్రాఫ్ పెరుగుతున్న తరుణంలో, ఈ నెల 14న పిఠాపురంలో జరగాల్సిన పార్టీ ఆవిర్భావ సభ రద్దు కావడం చర్చనీయాంశంగా మారింది. స్వయంగా అధినేత పవన్ కల్యాణ్ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఈ సభ పార్టీ బలోపేతానికి ఒక దిక్సూచిలా మారుతుందని కేడర్ ఎంతో ఆశగా ఎదురుచూసింది. కానీ, ప్రస్తుత నిర్ణయం కార్యకర్తల ఉత్సాహంపై నీళ్లు చల్లిందనే చెప్పాలి.పార్టీ అధికారికంగా చెబుతున్న ప్రధాన కారణం సభ్యత్వ నమోదు. ఇప్పటివరకు దాదాపు 8.70 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు గడువు రేపటితో ముగియాల్సి ఉన్నా, లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ గడువును పొడిగించే ఆలోచనలో అధిష్టానం ఉంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించుకోవాలంటే గణాంకాలు ముఖ్యం కాబట్టి, సభ ఏర్పాట్ల కంటే సభ్యత్వాలపైనే పూర్తి దృష్టి పెట్టాలని పవన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే సభ రద్దు వెనుక ఇతర బలమైన కారణాలున్నాయని సమాచారం. సభ్యత్వ నమోదుతో పాటు మరికొన్ని అంశాలు కూడా ఇందుకు దోహదం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. వేలాదిగా తరలివచ్చే కేడర్‌కు ఎండ దెబ్బ తగలకుండా చూడటం అధినేత బాధ్యతగా భావిస్తున్నారు. రాష్ట్రంలో జరిగిన కల్తీ పాలు, బాణాసంచా పేలుడు ఘటనలు పార్టీ వర్గాల్లో కొంత ఆవేదనను నింపాయి. ఇలాంటి సమయంలో భారీ వేడుకలు నిర్వహించడం సబబు కాదని పార్టీ భావించి ఉండవచ్చు. పిఠాపురం పవన్ కల్యాణ్ సొంత నియోజకవర్గం కావడంతో, అక్కడ ఎలాంటి అపశ్రుతులు జరగకూడదని, అత్యంత పకడ్బందీగా మరోసారి పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి.జనసేన పార్టీకి భావోద్వేగాలే బలం. పవన్ కల్యాణ్ పిలుపు కోసం ఎదురుచూసే లక్షలాది మంది యువత, పిఠాపురం వేదికగా ఆయన ఇచ్చే పొలిటికల్ స్పీచ్ కోసం సిద్ధమయ్యారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో ఇలాంటి భారీ బహిరంగ సభలు కార్యకర్తల్లో కొత్త జోష్ నింపుతాయి. ఇప్పుడు సభ రద్దు కావడంతో, క్షేత్రస్థాయిలో కేడర్ డీలా పడిపోయింది. పార్టీ బలోపేతం ముఖ్యమే కానీ కార్యకర్తల ఆత్మీయ కలయిక కూడా అంతే ముఖ్యమనేది సగటు జనసైనికుడి ఆవేదన.నిర్ణయం కఠినంగా ఉన్నా, పార్టీ దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా పవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. సభ రద్దుతో వచ్చిన అసంతృప్తిని పోగొట్టాలంటే, సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టించడమే కాకుండా, త్వరలోనే మరో భారీ మేనిఫెస్టో సభ లేదా ప్లీనరీ లాంటి కార్యక్రమాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉంది.

## పార్టీ తోడు లేకుంటే మీరంతా

# ఎక్కడ.. చంద్రబాబు క్లాస్?!

**విజయవాడ,** టీడీపీ అధినేత చంద్రబాబు. వివాదాస్పదంగా మారిన ఎమ్మెల్యేలకు తనదైన శైలిలో చెక్ చెప్పారు. అందరూ బుద్ధిగా ప్రవర్తించాలని లేకుంటే వేటు తప్పదని స్మూత్ గా హెచ్చరించారు. ప్రజలు కూటమి సర్కార్ పై నమ్మకముంచి గెలిపించారని.. లేదంటే మీరంతా ఎక్కడుండేవారు గుర్తుచేసుకోవాలన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, తాను, పవన్ కల్యాణ్.. కలిసికట్టుగా సాగుతుంటే.. మీరు మాత్రం లేనిపోని వివాదాలతో కాలం గడుపుతున్నారని హెచ్చరించారు.చంద్రబాబు అసెంబ్లీ వేదికగానే ఎమ్మెల్యేలకు ఏకమొత్తంగా క్లాస్ ఇచ్చేశారు. ఎవరికివారు తామే బలవంతులం అనుకుంటున్నారని, అలా అయితే 2019లో ఎందుకు పరాజయం పాలయ్యారో ఆలోచించుకోవాలని చురకలు అంటించారు. తాను, పవన్ కళ్యాణ్, మోడీ ముగ్గురు కలిస్తేనే ప్రజలు విశ్వసించి ఓట్లేశారని, ఈ కూటమి సజావుగా సాగేందుకు నాయకులు కూడా కలిసి ఉండాలని తేల్చి చెప్పారు. అంతేకాదు, ఎవరైనా తమకు సొంత బలం ఉంటుందని అనుకుంటే తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.కూటమిలో ఉన్న పవన్, మోడీ, తాను ప్రజలకు మరింత చేరువ అవుతున్నామని, క్షేత్రస్థాయిలో నాయకులు కీచులాడుకోవడం వస్తే అది వారికే నష్టమని వ్యాఖ్యానించారు. కలివిడిగా ఉంటేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. అలాకాదని అనుకుంటే అప్పుడు తెలుస్తుందని పరోక్షంగా హెచ్చరించారు. కూటమిగా ఉండాల్సిన అవసరం అందరికీ ఉంటుందని వ్యాఖ్యానించారు.నేతలు తమంత వారు లేరని భావిస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వివాదాలు కూడా అదేవిధంగా కొనసాగుతున్నాయి. గతం నుంచి వివాదాలకు దిగుతున్న నేతలు కొందరు అయితే, కొత్తగా మరికొందరు వివాదాలకు కేంద్రంగా మారుతున్నారు. దీంతో పైస్థాయిలో కూటమి నాయకుల మధ్య ఐక్యత ఉన్నప్పటికీ, గ్రౌండ్ లెవెల్లో మాత్రం ఒకింత ఇబ్బందికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

# కల్తీ పాల ఘటన ..మూడేళ్ల చిన్నారి మృతి

**రాజమండ్రి** రాజమండ్రి కల్తీ పాల ఘటనలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మూడేళ్ల చిన్నారి మృతి చెందాడు. 23 రోజులుగా మృత్యువుతో పోరాడి జయకృష్ణ (3) ప్రాణాలు విడిచాడు. దాంతో కల్తీ పాల ఘటనలో మృతుల సంఖ్య 123 కు చేరింది. జయకృష్ణ మృతితో తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.



## మూసీలో పొంగుతున్న

# రాజకీయ కాలుష్యం

**హైదరాబాద్,** హైదరాబాద్‌కు ఇప్పుడు కొత్త జ్వరం పట్టుకుంది. అదే.. 'మూసీ ఫీవర్'. నదిని శుద్ధి చేస్తామని ఒకరు అంటే, ఆ ప్రాజెక్టు వెనుక 'అతివృష్టి' (అవినీతి) ఉందని మరొకరు, అసలు తాము వస్తే మూసీని 'అమృతం'లా మార్చేవాళ్ళమని ఇంకొకరు.. మొత్తానికి మూసీ నీళ్ళ కంటే, మూసీపై జరుగుతున్న రాజకీయ కాలుష్యమే ఇప్పుడు సిటీలో హాట్ టాపిక్.మన రాజకీయ నాయకులకు ఏదైనా ప్రాజెక్టు అంటే మొదట గుర్తొచ్చేది 'విగ్రహం'. మూసీ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 5,000 కోట్లు దాటినా, ప్రతిపక్షాలకు మాత్రం అందులో కనిపించేది కేవలం ఒక విగ్రహం మాత్రమే! "అమ్మో! విగ్రహానికి వంద కోట్లా?" అంటూ ఒక వర్గం గగ్గోలు పెడుతుంటే, అటువైపు ప్రభుత్వం ఏమో "మేము చేసేది నది ప్రక్షాళన, విగ్రహం ఒక్కటే కాదు" అని వివరణ ఇచ్చుకోలేక పడుతున్న పాట్లు చూస్తుంటే.. అసలు ప్రాజెక్టు దేనికో, అది దేనికో అర్థం కాక సామాన్యుడు తల పట్టుకుంటున్నాడు.సీఎం రేవంత్ రెడ్డి గారి ఉద్దేశం చూస్తుంటే, హైదరాబాద్‌ను లండన్ థేమ్స్ నది రేంజ్‌లోకి తీసుకెళ్లాలని ఉంది. "సబర్మతిని అభివృద్ధి చేయొచ్చు, యమునను బాగు చేయొచ్చు.. మరి మన మూసీని ఎందుకు చేయకూడదు?" అని ఆయన అడుగుతుంటే, ప్రతిపక్షాలు "మీరు చేసేది అభివృద్ధి కాదు, 'లూటిఫికేషన్'" అని ఎదురుదాడి చేస్తున్నాయి. చివరకు పరిస్థితి ఎలా ఉందంటే, మూసీలో నీళ్లు పారడం సంగతి పక్కన పెడితే, మాటల యుద్ధం మాత్రం వరదలా పారుతోంది.ఏ రాజకీయ గొడవైనా చివరకు 'లీగల్ నోటీసుల' దగ్గర ఆగుతుంది. ప్రాజెక్టుపై ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ నేతలకు ఏకంగా లీగల్ నోటీసులు రావడంతో.. ఇప్పుడు అసలు పోరాటం 'వాస్తవాల' మీద జరుగుతుందా లేక 'కోర్టు మెట్ల' మీద జరుగుతుందా అనే అనుమానం రాక మానదు. ఆరోపణలు చేయడం, నోటీసులు రావడం, మళ్లీ ప్రెస్ మీట్లు పెట్టడం.. ఇదంతా చూస్తుంటే హైదరాబాద్ అభివృద్ధి ఏమో కానీ, లాయర్ల ఆదాయం మాత్రం ఖచ్చితంగా పెరిగేలా ఉంది! అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డిగారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వబోతున్నారు. ప్రభుత్వం తన వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఫెయిల్ అయ్యిందనే విమర్శలకు, ఈ ప్రజెంటేషన్ చెక్ పెడుతుందా? లేక ఆ ప్రజెంటేషన్‌ను చూసి ప్రతిపక్షాలు మరో రకమైన విమర్శలకు సిద్ధమవుతాయా? అన్నదే అసలైన సస్పెన్స్.నది కలుషితమైతే నీటిని శుద్ధి చేయొచ్చు. కానీ, రాజకీయాల్లో కలుషితమైన అభిప్రాయాలను శుద్ధి చేయడానికి ఏ ప్లాంట్ పనికొస్తుంది? కేవలం విగ్రహాలు, విమర్శల చుట్టూ తిరిగితే, మూసీ ప్రక్షాళన అనేది నగరానికి ఒక 'స్వప్నం'గానే మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం చెప్పే 'గ్లోబల్ సిటీ' కల నెరవేరాలంటే, ప్రజలకు కావాల్సింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు మాత్రమే కాదు.. పారదర్శకమైన పాలన, క్షేత్రస్థాయిలో భరోసా!

# లిక్కర్ స్కాంలో ఆస్తుల అటాచ్

**విజయవాడ,** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ లో ఈడీ దూకుడు పెంచింది. మాజీ సీఎం జగన్ తరపున పనులు చక్కబెట్టారన్న ఆరోపణలున్న వారిని ఈడీ పిలిచి ప్రశ్నిస్తోంది. ఇప్పటికే వెయ్యి కోట్ల మనీలాండరింగ్ ను గుర్తించినట్లుగా చెప్పి నాలుగు వందల కోట్లకు పైగా ఆస్తులను అటాచ్ చేసింది. సిట్ దర్యాప్తుపై వైసీపీ తీవ్ర విమర్శలుచేసింది. అసలు మద్యం స్కామే లేదని అంతా సృష్టిస్తున్నారని ఆరోపించింది. కానీ ఈడీ దర్యాప్తుపై మాత్రం నోరు మెదపడం లేదు. ఎందుకు మౌనంగా ఉంటున్నారు? ఆంధ్రప్రదేశ్ మద్యం స్కాంలో జరిగిన సుమారు రూ. 4,000 కోట్ల కుంభకోణం కేసులో ఈడీ తన పట్టును బిగిస్తోంది. ఏకంగా రూ. 441.63 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. ఇందులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి, బూనేటి చాణక్య, వాసుదేవరెడ్డి వంటి వారి స్థిరాస్తులు, బ్యాంక్ నిల్వలు ఉన్నాయి. ఇప్పటివరకు దాదాపు రూ. 1,048 కోట్ల మేర ముడుపులు చేతులు మారినట్లు ఈడీ నిర్ధారించింది. మద్యం తయారీదారుల నుంచి బలవంతంగా నగదు, బంగారం వసూలు చేశారని, ఆ సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించారని దర్యాప్తు సంస్థ గట్టి ఆధారాలు సేకరించింది.గతంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తు చేపట్టినప్పుడు వైఎస్సార్సీపీ నేతలు తీవ్రంగా స్పందించాయి. అదంతా రాజకీయ కక్ష సాధింపు అని, టీడీపీ ప్రభుత్వం కావాలనే అబద్ధపు కేసులు సృష్టిస్తోందని ఆరోపించాయి. కానీ, ఇప్పుడు ఈడీ రంగంలోకి దిగి ఆస్తులను జప్తు చేస్తున్నా, నోటీసులు జారీ చేస్తున్నా వైఎస్సార్సీపీ అగ్రనాయకత్వం నుంచి ఆ స్థాయిలో ఖండనలు రావడం లేదు. సిట్‌ను విమర్శించినట్లుగా ఈడీని విమర్శించలేకపోవడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహం , భయం దాగి ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన ఈడీని నేరుగా టార్గెట్ చేస్తే అది ఢిల్లీ స్థాయిలో రివర్స్ అవుతుందనే ఆందోళన వైఎస్సార్సీపీలో కనిపిస్తోందని చెబుతున్నారు. అందుకే సిట్‌ను రాష్ట్ర ప్రభుత్వ విభాగంగా ముద్ర వేసి తిట్టగలిగిన వారు, ఈడీ దగ్గరకు వచ్చేసరికి మౌనంగా ఉండిపోతున్నారు. ఈడీ తన దర్యాప్తులో మనీ లాండరింగ్ ఆధారాలతో చర్యలు తీసుకోవడం వైఎస్సార్సీపీకి గట్టి ఎదురుదెబ్బ. కేవలం రాజకీయ ఆరోపణలైతే ప్రజల్లో సానుభూతి పొందవచ్చు, కానీ వందల కోట్ల ఆస్తులను జప్తు చేయడం, నగదు లావాదేవీలను సాక్ష్యాలతో సహా చూపడం వంటివి ప్రజల్లో పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తాయి. ఈ స్కామ్‌లో ఇప్పటికే జగన్ కు అత్యంత సన్నిహితులుగా వ్యవహరించిన వారిని పిలిచి ప్రశ్నించారు ఈడీ అధికారులు. ఐదేళ్ల పాటు వైసీపీ హయాంలో పూర్తి స్థాయిలో చక్రం తిప్పిన మాజీ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, జగన్ వ్యక్తిగత పీఏ కృష్ణమోహన్ రెడ్డి వంటి వారిని పిలిపించి.. గత పదేళ్ల బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పాన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తుల డాక్యుమెంట్లను తీసుకున్నారు. అలాగే జగన్‌కు మరో అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన విజయవాడ జిల్లా జైలులో ఉన్న ఏ1 నిందితుడు రాజ్ కేసిరెడ్డిని కోర్టు అనుమతితో విచారించి కీలక వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగానే ప్రస్తుతం ఇతర అధికారులకు, రాజకీయ అనుచరులకు నోటీసులు వెళ్తున్నాయి.

# 12 నైట్ ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతి

**హైదరాబాద్,** తెలంగాణలో సాయంత్రం పూట బీటెక్ చదువులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ఉన్న 12 ఇంజినీరింగ్ కాలేజీల్లో పలు రకాల బీటెక్ కోర్సులను సాయంత్రం పూట చెప్పనున్నారు. గత కొంతకాలంగా ఈ సాయంత్రం బీటెక్ కోర్సులకు సంబంధించిన ఫైల్ పెండింగ్‌లో ఉండగా.. తాజాగా తుది ఆమోదం లభించింది. ఈ విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లు ఇచ్చేందుకు అనుమతినిచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయానికి ఆమోద ముద్ర వేసింది. రాష్ట్రంలో విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. విద్యా శాఖను తన వద్దే ఉంచుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విద్యా శాఖకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. తెలంగాణలో 12 ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో సాయంత్రం బీటెక్ కోర్సులను అందించే నిర్ణయానికి రేవంత్ రెడ్డి సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గత కొన్ని నెలలుగా ఈ సాయంత్రం ఇంజినీరింగ్ కోర్సుల ఫైల్ ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉండగా.. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోద ముద్ర వేశారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ విద్యా శాఖ జీఓ నంబర్ 30ని జారీ చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది.ఇక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 కాలేజీల్లో ఈ ఈవెనింగ్ బీటెక్ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. ఒక్కో కాలేజీకి 1 నుంచి 5 కోర్సులు చెప్పేందుకు అనుమతులు మంజూరు చేశారు. ఇక ఒక్కో కోర్సులో తక్కువలో తక్కువగా 15 సీట్లు.. ఇక అత్యధికంగా 60 సీట్లకు అవకాశం కల్పించారు. ప్రస్తుత 2026-27 విద్యా సంవత్సరం నుంచే ఈ కాలేజీల్లో ప్రవేశాలు జరుపుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. జాయింట్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష నిర్వహించి సీట్లను భర్తీ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.పాలిటెక్నిక్ కోర్సులు పూర్తి చేసి.. కనీసం ఏడాది పాటు ఉద్యోగం చేసిన అనుభవం ఉన్నవారు ఈ బీటెక్ కోర్సులో చేరొచ్చని అధికారులు వెల్లడించారు. ఒకవేళ ఇప్పటికే బీటెక్ కోర్సు పూర్తి చేసిన వారు ఎంటెక్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందొచ్చు. ఇలా చేరిన వారికి సాయంత్రం వేళ తరగతులను నిర్వహించనున్నారు. ఈ సాయంత్రం కోర్సులకు కూడా రెగ్యులర్ కోర్సులకు ఖరారు చేసిన ఫీజునే చెల్లించాల్సి ఉంటుంది.2024లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈసెట్ కన్వీనరే ఈ పరీక్షను నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే రాష్ట్ర ఉన్నత విద్యామండలి కూడా ఈసెట్ కన్వీనర్, ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఆచార్య చంద్రశేఖర్‌కు ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు.. ఎంటెక్ సీట్ల భర్తీకి కూడా రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేయగా.. అయితే వాటిని ఎలా భర్తీ చేస్తారు అనే దానిపై మాత్రం ఇంకా స్పష్టత లేదు. అయితే 3, 4 కాలేజీల్లోనే సాయంత్రం ఎంటెక్ కోర్సులకు అనుమతులు వచ్చాయి.

సాయంత్రం బీటెక్ కోర్సులకు అనుమతి పొందిన కాలేజీలు చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) వల్లూరుపల్లి నాగేశ్వరరావు విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి) మాటూరి వెంకట సుబ్బారావు ఇంజినీరింగ్ కాలేజీ (ఎంవీఎస్ఆర్) స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ (స్టాన్లీ) మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (మెథడిస్ట్) మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) మాతృశ్రీ ఇంజినీరింగ్ కాలేజీ అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలాజికల్ సైన్సెస్ (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వేపలగడ్డ) జయప్రకాశ్ నారాయణ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (మహబూబ్‌నగర్) అనుబోస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఖమ్మం జిల్లా పాల్వంచ) సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం) సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కాలేజీ (మేడ్చల్ జిల్లా)

# పరకామణి అక్రమాలపై సిఐడి, ఏసీబీ విచారణ జరపాలి

**తిరుపతి** టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమల పరకామణి లెక్కింపులో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. 2024 అక్టోబర్ 6న సీనియర్ అసిస్టెంట్ ఎస్. కృష్ణ కుమార్ పరకామణి రిజిస్టర్లో డబ్బుల నమోదులో అక్రమాలకు పాల్పడ్డాడు. సుమారు 950 విదేశీ కరెన్సీ నోట్లను (100 డాలర్లు) తక్కువ విలువగా చూపించి టీటీడీకి అప్పగించాడు. అసలు విలువ సుమారు రూ.87.21 లక్షలు కాగా, ఎఫ్ఐఆర్లో రూ.6.74 లక్షల దుర్వినియోగం మాత్రమే చూపించారని అన్నారు. అక్టోబర్లో జరిగిన ఘటనపై 2025 మార్చి 14న మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదు కావడం విడ్డూరమని అన్నారు. ఈ ఆలస్యంతో నిందితుడు అరెస్టు కాకుండా సుప్రీం కోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందాడు. పరకామణి ఉద్యోగి పెంచలయ్యపై 24 సార్లు బంగారం దొంగతనం ఆరోపణలు ఉన్నప్పటికీ కఠిన చర్యలు లేవు. అతని వద్ద 555 గ్రాముల బంగారం, 117 గ్రాముల వెండి దొరికినట్లు సమాచారం. గతంలో రవి కుమార్ 800 డాలర్ల దొంగతనం కేసులో పెద్ద వివాదం చేశారు. తన తప్పుకు ప్రాయశ్చిత్తంగా రవి కుమార్ రూ.100 కోట్ల విలువైన ఆస్తులు టీటీడీకి రాసిచ్చాడు . ప్రస్తుతం జరుగుతున్న పెద్ద ఎత్తున అవినీతిపై ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందనేది నా ప్రశ్న. బి.ఆర్. నాయుడు నేతృత్వంలోని టీటీడీ పాలకమండలి శ్రీవారి ఆభరణాలు, కానుకలకు రక్షణ కల్పించడంలో విఫలమైంది . తిరుమలలో భక్తుల మరణాలు, గోమాతల మరణాలు, నెయ్యి కొరత తీవ్ర ఆవేదనకు గురి చేస్తుంది పరకామణిలో జరుగుతున్న అక్రమాలపై సిఐడి, ఏసీబీ తో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు..

## రంజాన్ మాసం సహనం, దానం, సహోదర భావానికి ప్రతీక

**- బోయిన్ పల్లి ఇఫ్తార్ విందులో**

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్




**సికింద్రాబాద్** నియోజకవర్గం లోని బోయిన్ పల్లి కడక్ పుర ప్రాంతం లోని నేతాజీ నగర్ లో సయ్యద్ అమీర్ గారి ఆధ్వర్యంలో గత 14 ఏళ్ళుగా నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిష్ఠగా ఉపవాస దీక్ష చేస్తారని, భారతదేశంలో సర్వ మతాలు సమానమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఈ పవిత్ర దినాల ముఖ్య ఉద్దేశం అందరూ దాన, సహన, సహోదర భావ గుణాలతో ప్రవర్తించాలని చెప్పారు. ఇన్నేళ్ళుగా ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తున్న అమీర్ భాయ్ ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

ఈ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్, మారుతి గౌడ్,బల్వంత్ రెడ్డి, అరుణ్ యాదవ్, ప్రభు గుప్త, హైదర్, రియాజుద్దీన్, సదానంద్ మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో

# నిందితుడు అరెస్టు



**మేడ్చల్** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ఎక్సైజ్ పిఎస్ పరిధి పర్వతాపూర్ రోడ్డులో గంజాయి విక్రయాలు జరుపుతున్న కుమ్మరి గోపి అనే వ్యక్తిని అదుపులోకి ఎస్.టి.ఎఫ్ టీం అదుపు లోకి తీసుకుంది. నిందితుడు కుమ్మరి గోపి వద్ద 1.3 కేజీల గంజాయి స్వాధీనం. చేసుకుంది. నిందితుడిని గంజాయిని ఘట్కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కి అప్పగించింది. ఘట్కేసర్ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా రిమాండ్ కి తరలించారు.

# ట్రెండింగ్ లో చైనా ప్రొఫెసర్ ప్రిడిక్షన్

**బీజింగ్,** ఇరాన్, అమెరికా యుద్ధం 11వ రోజుకు చేరింది. ఇటు ఇరాన్, అటు అమెరికా వెనక్కి తగ్గడం లేదు. ఇరాన్ అణు కార్యకలాపాలు కొనసాగిస్తోందన్న సాకుతో అమెరికా ఈ యుద్ధం మొదలు పెట్టింది. మొదటి రోజే ఇరాన్ సుప్రీం లీడర్‌ను మట్టుబెట్టినా ఇరాన్ వెనక్కు తగ్గడం లేదు. అమెరికాతోపాటు అమెరికాకు మద్దతుగా ఉన్న ఇజ్రాయెల్, యూఏఈ, ఖతార్, సౌదీ అరేబియా, దుబాయ్, బహ్రెయిన్‌తోపాటు 14 దేశాలపై దాడులు చేస్తోంది. యుద్ధం నాలుగు వారాలు కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. తాజాగా యుద్ధం సెప్టెంబర్ వరకు కొనసాగే అవకాశం ఉందని అమెరికా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈ యుద్ధంలో ఎవరు గెలుస్తారన్న చర్చ మొదలైంది.చైనా విశ్లేషకుడు ప్రొఫెసర్ జియాంగ్ ఇరాన్ అమెరికా యుద్ధంపై 2024లో చేసిన ప్రెడిక్షన్ ఇప్పుడు వైరల్‌గా మారింది. 2024 మేలో ట్రంప్ మళ్లీ అధ్యక్షుడవుతాడని, అమెరికా?ఇరాన్ యుద్ధం జరుగుతుందని, అమెరికా ఓడిపోతుందని జియాంగ్ ఊహించాడు. మొదటి రెండు సంభవించాయి, మూడోది జరిగే అవకాశం ఉందని సోషల్ మీడియా వైరల్. ఇరాన్ అసిమెట్రిక్ ఆయుధాలు, ప్రాక్సీలతో పోరాడుతుందని చెప్పాడు.ఇరాన్ పర్వతాలు, విశాల భూభాగం ఆక్రమణకు మలుపిస్తాయి. మిలియన్ల సైన్యం అవసరమని జియాంగ్ అంచనా. అమెరికా దూరం వల్ల లాజిస్టిక్స్ సమస్యలు తలెత్తుతాయి. గల్ఫ్ ఆయిల్ కేంద్రాలు, ఆర్మూజ్ జలసంధి మూతపడితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది.ఏథెన్స్ స్పార్టాతో పోల్చుకుని బలవంతుడైనా దూర యుద్ధంలో ఓడిపోయింది. దీర్ఘకాలం యుద్ధం కొనసాగడం, దూర ప్రాంతం నగరంపై దాడి చేయడం కారణంగా లాజిస్టిక్ సమస్యలు వచ్చాయి. దీర్ఘకాలిక ఒత్తిడి కారణంగా ఏథెన్స్ ఓడిపోయింది. ఇదే పరిస్థితి అమెరికాకు వస్తుందని జియాంగ్ తెలిపారు.యుద్ధం కారణంగా అమెరికా రిసోర్సెస్ తగ్గుతూ, రష్యా?చైనా బలపడతాయని ప్రిడిక్షన్. ఇరాన్ గెలిచినా ప్రాంతీయ నష్టాలు తీవ్రం. యుద్ధం పొడిగితే ప్రపంచ చమురు ధరలు, ఆర్థిక అస్థిరత పెరుగుతాయి.

అక్షరగళం

గురువారం, మార్చి 12, 2026



## గ్లామర్‌తో గత్తర లేపిన

# అప్సర రాణి..

**ఆర్జీవీ ఫేవరెట్ హీరోయిన్ ఇప్పుడు ఎక్కడుంది?**

సినీ పరిశ్రమలో చాలామంది హీరోయిన్లు ప్రారంభంలో మంచి జోరు చూపించి తర్వాత క్రమంగా సినిమాలకు దూరమవడం సహజమే. కొంతమంది పెళ్లి చేసుకుని ఇండస్ట్రీకి గుడ్‌బై చెబుతుంటే, మరికొందరు అవకాశాలు తగ్గడంతో మెల్లగా తెరపై కనిపించకుండా పోతారు. ఇలాంటి హీరోయిన్లలో ఒకరు అప్సర రాణి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలలో కనిపిస్తున్న ఈ బ్యూటీని చాలా మంది వెంటనే గుర్తుపట్టలేకపోయినా, ఒకప్పుడు ఆమె యువతలో మంచి క్రేజ్ సంపాదించింది. తన అందం, గ్లామర్‌తో కుర్రకారును ఆకట్టుకున్న అప్సర రాణి కొంతకాలం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా నిలిచింది.అప్సర రాణి అసలు పేరు అంకేత మహారాణా. అయితే సినీ రంగంలోకి వచ్చిన తర్వాత ఆమె అప్సర రాణి అనే పేరుతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన సినిమాలతో ఆమెకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. అప్సర రాణి హీరోయిన్‌గా మొదటిగా '4 లెటర్స్' అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత తెలుగు, హిందీ భాషల్లో పలు సినిమాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ముఖ్యంగా బోల్డ్ పాత్రల్లో నటించడంలో ఆమె వెనుకాడకపోవడం వల్ల త్వరగా పాపులారిటీ పొందింది. ప్రత్యేకంగా రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన 'డేంజర్' సినిమాలో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆ సినిమాలో తన గ్లామర్‌తో పాటు నటనతో కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా అప్సర రాణి చాలా యాక్టివ్‌గా ఉంటుంది.

తరచూ తన ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తుంటుంది. ఆమె పోస్ట్ చేసే గ్లామర్ ఫోటోలు సోషల్ మీడియాలో తరచూ వైరల్ అవుతుంటాయి. అయితే ఒకప్పుడు వరుస అవకాశాలు అందుకున్న ఈ బ్యూటీకి ప్రస్తుతం పెద్దగా సినిమా ఆఫర్లు రావడం లేదని తెలుస్తోంది. కొన్ని ప్రాజెక్టులు చర్చల్లో ఉన్నప్పటికీ పెద్దగా సినిమాల్లో కనిపించకపోవడంతో అభిమానులు కూడా ఆమె రీఎంట్రీ కోసం ఎదురు చూస్తున్నారు. గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న అప్సర రాణి మళ్లీ పెద్ద సినిమాలతో తిరిగి రావాలని అభిమానులు ఆశిస్తున్నారు. భవిష్యత్తులో ఆమెకు మంచి అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి.


## చారిత్రక యోధురాలు

# సత్యవతి



కథానాయిక రీతూవర్మకు మంచి అవకాశాలైతే వస్తున్నాయి కానీ..ఆ మేరకు విజయాలు మాత్రం దక్కడం లేదు. అయితే నటనాపరంగా చక్కటి ప్రతిభాపాటవాల్ని ప్రదర్శిస్తూ కెరీర్‌లో రాణిస్తున్నది. తాజాగా ఈ భామ తెలుగులో భారీ ఆఫర్‌ను దక్కించుకుంది. అగ్ర హీరో గోపీచంద్ సరసన కథానాయికగా ఖరారైంది. సంకల్ప్ రెడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్నారు. 'గోపీచంద్ 33' అనే వర్కింగ్ టైటిల్‌తో హిస్టారికల్ మూవీగా తెరకెక్కుతున్నది. ఈ సినిమాలో రీతూవర్మ 7వ శతాబ్దానికి చెందిన సత్యవతి అనే చారిత్రక యోధురాలు పాత్రలో కనిపించనుంది. మంగళవారం రీతూవర్మ జన్మదినం సందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె విల్లు ఎక్కుపెట్టి సమరానికి సిద్ధమన్నట్లుగా కనిపిస్తున్నది. తీక్షణమైన ఆమె చూపులు పాత్ర తాలూకు పవర్‌ను సూచిస్తున్నాయి. గిరిజన తెగ తాలూకు సంస్కృతి, ధైర్యాన్ని ప్రతిబింబించేలా ఆమె పాత్ర సాగుతుందని, రీతూవర్మ కెరీర్‌లోనే ఉత్తమ పాత్రగా నిలుస్తుందనే నమ్మకం ఉందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్, దర్శకత్వం: సంకల్ప్ రెడ్డి.

## జైలర్-2లో పోలీస్‌గా?




అగ్ర హీరో రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దర్శకత్వంలో రూపొందిన బ్లాక్‌బస్టర్ 'జైలర్' ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. అనేక సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్‌తో, పలు క్యామియోలతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిన సినిమా ఇది. ప్రస్తుతం ఈ సినిమా సీక్వెల్ కోసం సినీ అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'జైలర్'లో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ చేసిన స్పెషల్ రోల్స్ సినిమా విజయంలో కీలక పాత్ర పోషించగా, ఈ 'జైలర్ 2'లో కూడా సరికొత్త క్యామియోలతో తెరపై సందడి చేయించనున్నారు దర్శకుడు నెల్సన్. ఇందులో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్‌లతో పాటు బాలీవుడ్ బాద్‌షా షారుక్‌ఖాన్ కూడా నటించనున్నారు. మొన్నటివరకూ రూమర్ అనుకున్న ఈ వార్తపై రీసెంట్‌గా స్పష్టత వచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో షారుక్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారట. కథలో కీలకంగా ఆయన పాత్ర ఉంటుందట. ఎస్.జె.సూర్య కాంబినేషన్‌లో ఆయన పాత్ర సాగుతుందని, రజనీకాంత్, షారుక్ కాంబినేషన్ సీన్స్ గూజ్‌బంప్స్ తెప్పిస్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ పానిండియా సినిమా ప్రపంచవ్యాప్తంగా ఆగస్ట్ 14న విడుదల కానుంది.



## రవితేజ సినిమాలో కీలకంగా..

ఓ అరడజను హిందీ సినిమాల్లో ప్రస్తుతం భాగమై ఉన్నది ముంబయ్ సోయగం తమన్నా భాటియా. వీటిలో కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమాలు కొన్నుంటే, ప్రత్యేక గీతాల్లో నర్తిస్తున్న సినిమాలు కొన్నున్నాయి. 'పురుషన్' అనే ఓ తమిళ సినిమాలో కూడా ఈ అందాలభామ నటిస్తున్నది. తెలుగులో నటించిన 'దటీజ్ మహాలక్ష్మి' సినిమా విడుదల కావాల్సివుంది. ఇదిలావుంటే.. తాజాగా టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న ఓ ప్రస్టేజియస్ సినిమాలో కీ రోల్ పోషించేందుకు తమన్నా ఇటీవలే సైన్ చేసిందట. ఆ సినిమా మరేదోకాదు, రవితేజ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఇరుముడి'. ఇప్పటివరకూ వచ్చిన రవితేజ సినిమాలకు భిన్నంగా, భావోద్వేగాలతో కూడిన ఓ వినూత్న కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా, కథలోని కీలకమైన ఓ పాత్రకు తమన్నాను దర్శకుడు శివ నిర్వాణ ఎంపిక చేశారట. త్వరలోనే తమన్నా ఈ సినిమా సెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది.ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం విదితమే.

## 'దేవర 2'కు ముహూర్తం ఖరారైందా?



పానిండియా బ్లాక్‌బస్టర్ 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత తారక్ నుంచి వచ్చిన సినిమా 'దేవర'. రాజమౌళి సినిమా చేసిన హీరోకు వెంటనే హిట్ రావడం అసంభవం అనుకునే రోజుల్లో, ఆ సెంటిమెంట్‌ని బ్రేక్ చేసి, 500కోట్ల వసూళ్లు సాధించి, సోలో హీరోగా తారక్ కెరీర్‌లోనే వసూళ్ల పరంగా బెస్ట్‌గా నిలిచింది 'దేవర'. ఈ సినిమా సీక్వెల్ కోసం ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఎన్టీఆర్‌కు ఉన్న కమిట్‌మెంట్ల వల్ల ఈ సినిమా ఆలస్యం అవుతూవచ్చింది. అయితే.. ఎట్టకేలకు ఈ సినిమాపై నిర్మాత సుధాకర్ మిక్కిలినేని క్లారిటీ ఇచ్చారు. 'దేవర 2' రెగ్యులర్ షూటింగ్ మే నుంచి మొదలుకానున్నదని ఆయన తెలిపారు. ప్రస్తుతం తారక్ 'డ్రాగన్'(వర్కింగ్ టైటిల్) సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. దర్శకుడు ప్రశాంత్‌నీల్ తన గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమాను కూడా రెండు భాగాలుగా తీస్తున్నాడని వినికిడి. త్వరితగతిన ఈ సినిమా షూటింగ్‌ని పూర్తి చేసి, మే నుంచి 'దేవర 2' సెట్‌లోకి తారక్ ఎంట్రీ ఇస్తారట. కథలో భారీగా మార్పులు జరిగాయని, షూటింగ్ షెడ్యూల్ కూడా ఫైనల్ అయ్యిందని, ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని చిత్రబృందం చెబుతున్నది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సైఫ్ అలీఖాన్ విలన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154